
Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

సంపుటి : 01 సంచిక : 97 హైదరాబాద్ ఆదివారం 3 - 12 - 2023 పేజీలు : 08 వెల : 04




## హంగ్ పైనే ఆశలన్నీ



తెలంగాణ వీణ, హైదరాబాద్ : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై ఉత్కంఠ పెరుగుతోంది. మెజార్టీ సర్వే సంస్థలు కాంగ్రెస్‌కు పట్టం కట్టినా.. బీఆర్ఎస్ ఈ సర్వే అంచనాలతో ఏకీభవించడం లేదు. పోలింగ్ శాతం గతం కంటే తగ్గటంతో కాంగ్రెస్ కూడా చివరి నిమిషంలో అలర్ట్ అవుతోంది. ఇదే సమయంలో బీజేపీకి వచ్చే సీట్లు కీలకం కానున్నాయి. హంగ్ వస్తే ఎవరు ఎవరికి మద్దతు ఇస్తారు.. సంకీర్ణ సర్కారులో సీఎం అయ్యేది ఎవరు అన్న చర్చ మొదలైంది. మరోవైపు బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు తెరవెనుక రాజకీయం మొదలు పెట్టాయి.తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల పోరు హోరాహోరీగా సాగింది. అధికారంపైన బీఆర్ఎస్, కాంగ్రెస్ చివరి నిమిషం వరకు ధీమా వ్యక్తం చేశాయి. కానీ, మెజార్టీ ఎగ్జిట్ పోల్స్ కాంగ్రెస్‌కే మద్దతుగా నిలిచాయి. కొన్ని బీఆర్ఎస్‌కు ఛాన్స్ ఉందని అంచనా వేశాయి. ఇక ఒకటి రెండు సర్వేలు హంగ్‌కు కూడా అవకాశం ఉందని సంకేతాలు ఇచ్చాయి. పోలింగ్ పూర్తి కాకుండా ఎగ్జిట్ పోల్స్ రావటం.. రాత్రి వరకు పోలింగ్ జరగడం.. గతం కంటే పోలింగ్ శాతం తగ్గడం.. తదితర అంశాలు ఇప్పుడు ఆసక్తికంగా మారాయి. హంగ్‌పై చర్చకు దారితీశాయి.బీఆర్ఎస్‌కు మెజారిటీ వస్తే కేసీఆర్ సీఎం అవుతారు. కాంగ్రెస్‌కు మెజారిటీ వస్తే రేవంత్‌రెడ్డి లేదా భట్టి విక్రమార్క లేదా జానారెడ్డి, కోమటి రెడ్డి వెంకటరెడ్డిలో ఎవరో ఒకరు సీఎం అవుతారు. మరి హంగ్ వస్తే సీఎం ఎవరు అన్నది కూడా ప్రాధాన్యం సంతరించుకుంది. తెలంగాణలో హంగ్ అవకాశం ఉందని తుది పోలింగ్ శాతం తరువాత చర్చ మొదలైంది. సీఎన్ఎన్ ఎగ్జిట్ పోల్స్ ప్రకారం కాంగ్రెస్ 56, బీఆర్ఎస్ 48 సీట్లు సాధిస్తుంది. అదే సమయంలో బీజేపీ 10, ఎంఐఎం 6 సీట్లు దక్కించుకొనే అవకాశం ఉందని అంచనా వేసింది. తెలంగాణలో కాంగ్రెస్ అధికారం

మిగతా 2లో..



## కౌంటింగ్‌కు అంతా రెడీ

### ఉత్కంఠలో పార్టీలు, అభ్యర్థులు

తెలంగాణ వీణ, హైదరాబాద్ : తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల ఫలితాల ఉత్కంఠ ఆదివారం వీడనుంది. నెల రోజుల పాటు విస్తృత ప్రచారం చేసిన నాయకుల భవితవ్యం బయటపడనుంది.. ఆదివారం 8 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ మొదలవనుంది.. ఇందుకోసం ఎలక్షన్ కమిషన్ అన్ని రకాల ఏర్పాట్లను పూర్తి చేసింది. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై సర్వత్రా ఉత్కంఠగా మారిన క్రమంలో అధికార బీఆర్ఎస్ మళ్లీ అధికారాన్ని దక్కించుకుంటామని ధీమా వ్యక్తం చేస్తోంది. ఇప్పటికే ఎగ్జిట్ పోల్స్‌తో సంబరాలు చేసుకుంటున్న కాంగ్రెస్.. ఎగ్జామ్ పోల్స్ తమకు శుభవార్తను అందిస్తాయని ఆశ భావం వ్యక్తంచేస్తోంది. ఈ ఉత్కంఠ భరితమైన పోరుకు సర్వం సిద్ధమైంది. ప్రతి నియోజకవర్గంలో మొదటగా పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కించిన అనంతరం అరగంట తర్వాత ఈవీఎంలలో ఉన్న ఓట్లను లెక్కిస్తారు. ఇక హైదరాబాదులో 15 నియోజకవర్గాలకు గాను కౌంటింగ్ సెంటర్స్‌ను ఆయా ప్రాంతాలలో ఏర్పాటు చేశారు. ప్రతి నియోజకవర్గంలో లెక్కింపు కోసం 14 చొప్పున టేబుళ్లు, పోస్టల్ బ్యాలెట్ కోసం అదనంగా మరో టేబుల్ ను ఏర్పాటు చేస్తారు. మొత్తం ఈవీఎంల లెక్కింపు కోసం 1766 టేబుళ్లు, పోస్టల్ బ్యాలెట్ కోసం

మిగతా 2లో..



## అప్పుడే సీఎం సీటు పంచాయితీ షురూ

61 సీట్లు వస్తే కాంగ్రెస్ గెలిచినట్లే కానీ ఓడిపోవడానికి ఎక్కువ అవకాశం ఉంది. ఎందుకంటే కాంగ్రెస్‌లో సీఎం అభ్యర్థులు ఎక్కువ మరి

2లో..

### సీఆర్‌పీఎఫ్ బలగాల ఆధీనంలోకి

## నాగార్జున సాగర్ ప్రాజెక్టు



2లో..



### సరకు రవాణాలో దక్షిణ మధ్య రైల్వే

## అత్యుత్తమ రికార్డు

తెలంగాణ వీణ, సికింద్రాబాద్ : సరకు రవాణాలో దక్షిణ మధ్య రైల్వే రికార్డు నమోదు చేసింది. నవంబర్ 2023లో ప్రయాణీకుల రవాణా ద్వారా ఆర్జించిన ఆదాయం రూ. 469.40 కోట్లు మరియు 11.573 మిలియన్ టన్నుల సరుకు రవాణా గత ఆర్థిక సంవత్సరం నవంబర్ నెలతో పోలిస్తే ఇదే అత్యధికం. దక్షిణ మధ్య రైల్వే 2023లో ప్రయాణీకులు మరియు సరుకు రవాణా విభాగాల్లో గత ఏ ఆర్థిక సంవత్సరంలోనైనా నవంబర్ నెలలో పోలిస్తే ఇదే అత్యుత్తమ పనితీరును నమోదు చేసింది. నవంబర్ 2023లో జోన్ ప్రయాణీకుల ఆదాయాన్ని రూ. 469.40 కోట్లుగా నమోదు చేసింది. అదేవిధంగా, జోన్ 11.573 మిలియన్ టన్నుల సరుకు రవాణా మరియు రూ. 1131.13 కోట్ల సరుకు రవాణా ఆదాయాన్ని నవంబర్, 2023లో సాధించింది, ఇది ఏ ఆర్థిక

మిగతా 2లో..



### కాంగ్రెస్ అభ్యర్థులకు

## హైకమాండ్ అలర్ట్

తెలంగాణ వీణ, హైదరాబాద్ : తెలంగాణ ఎన్నికల ఫలితాలు వెలవడనున్నాయి. ఆదివారం ఉదయం 8 గంటల నుంచి కౌంటింగ్ ప్రక్రియ కొనసాగనుంది. ముందుగా బ్యాలెట్ ఓట్ల లెక్కింపు తర్వాత 8.30 గంటల నుంచి ఈవీఎంలలో నమోదైన ఓట్ల లెక్కింపు కొనసాగనుంది. అయితే, ఎగ్జిట్ పోల్స్ అన్ని పార్టీల్లో ఉత్కంఠ రేపుతున్నాయి. బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య

మిగతా 2లో..

# హంగ్ పైనే ఆశలన్నీ

మొదటిపేజీ తరువాయి..
దక్కించుకోవటానికి కావాల్సిన మ్యాజిక్ ఫిగర్ కాంగ్రెస్ లేదా బీఆర్ఎస్‌లో ఎవరికి వచ్చినా వాళ్లదే అధికారం.కానీ, మ్యాజిక్ ఫిగర్‌కు కొద్దిగా దూరంగా ఏ పార్టీ నిలిచినా.. తెలంగాణ రాజకీయం కొత్త టర్న్ తీసుకోవటం ఖాయం. అధిక స్థానాలు సాధించిన పార్టీకి ప్రభుత్వ ఏర్పాటుకు తొలి అవకాశం ఇస్తారు. ఆ సమయంలో పార్టీ ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన సంఖ్య నిరూపించుకోవాల్సి ఉంటుంది. ప్రస్తుత పరిస్థితుల్లో కాంగ్రెస్‌కు మద్దతుగా నిలిచే మరో పార్టీ కనిపించటం లేదు.కాంగ్రెస్‌కు అంచనా వేస్తున్నట్లుగా 60 లోపు సీట్లు వస్తే రాజకీయం మారటం ఖాయం. బీఆర్ఎస్‌కు ఎంఐఎం మద్దతు ఖాయమనేది అందరికీ తెలిసిన విషయమే. అయితే, ఇప్పుడు ఎంఐఎం కంటే బీజేపీకి ఎక్కువ సీట్లు వస్తాయని అంచనా వేస్తున్నారు. అదే జరిగితే బీఆర్ఎస్‌కు మద్దతు అవసరమైతే ఎంఐఎం, బీజేపీలో ఇద్దరి నుంచి మద్దతు కోరే అవకాశం ఉంటుంది. అయితే ఎంఐఎం, బీజేపీ రెండు పార్టీలు ఒకే కూటమిలో ఉండే అవకాశం ఉండదు. దీంతో, బీజేపీ బయట నుంచి బీఆర్ఎస్‌కు మద్దతు ఇచ్చేందుకు ముందుకు వస్తుందనే తెలుస్తోంది. బీఆర్ఎస్ ? బీజేపీ రెండు పార్టీల లక్ష్యం కాంగ్రెస్ కావటంతో బీజేపీ మద్దతుపై చర్చ జరుగుతోంది. ఇక ఎంఐఎం నేరుగా మద్దతు ఇవ్వకపోయినా..పరోక్షంగా సహకరించే అవకాశం ఉంది. ఈ నెల 3న వెల్లడయ్యే తుది ఫలితాల్లో ఏ పార్టీకి పూర్తి మెజార్టీ రాకపోయినా..తెలంగాణ రాజకీయం మరింత ఉత్కంఠగా మారడం ఖాయం

# కాంగ్రెస్ అభ్యర్థులకు హైకమాండ్ అలర్ట్

మొదటిపేజీ తరువాయి..
హోరాహోరి ఫైట్ జరగుతుందని.. హంగ్ వచ్చే అవకాశముందని కొన్ని సర్వేలు చెప్పగా.. మరికొన్ని సర్వేలు కాంగ్రెస్ దే పై చేయి ఉంటుందని ప్రకటించాయి. అయితే, కాంగ్రెస్ గెలుస్తుందన్న ఊహగానాల మధ్య కాంగ్రెస్ హై కమాండ్ అప్రమత్తం అయింది. గెలిచిన ఎమ్మెల్యేలు చేజారకుండా ఉండేందుకు ఇప్పటి నుంచే ప్రయత్నాలు ముమ్మరం చేసింది. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ఈసారి చాలా పకడ్బందీగా వ్యవహరించేందుకు సమాయత్తమవుతోంది. తమ పార్టీ అధికారంలోకి వస్తుందని గట్టిగా నమ్ముతున్న కాంగ్రెస్ పార్టీ ఈ విషయంలో పరిస్థితిని పరిశీలించేందుకు కాంగ్రెస్ హైకమాండ్ కర్నాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌ను హైదరాబాద్‌కు పంపిస్తోంది. సాయంత్రం వరకు డీకే శివకుమార్ హైదరాబాద్ కు రానున్నారు. ఇప్పటికే అభ్యర్థులకు కాంగ్రెస్ పార్టీ పలు సూచనలు చేసింది.. గెలిచిన అభ్యర్థులు ఆదివారం సాయంత్రం హైదరాబాద్ కు రావాలని ఆదేశించింది.అంతేకాకుండా.. తెలంగాణకు ఏఐసీసీ పెద్దలను కూడా రంగంలోకి దింపింది హైకమాండ్.. ఏఐసీసీ పరిశీలకులు తెలంగాణకు రానున్నారు. తెలంగాణ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో చిదంబరం, సుశీల్ కుమార్ షిండే, సూర్జేవాలాకు టీకాంగ్రెస్ వ్యవహారాల బాధ్యతలను అప్పగించింది. ఉదయాన్నే చిదంబరం, షిండే, సూర్జేవాలా హైదరాబాద్‌కు రానున్నారు. ఏఐసీసీ పెద్దలు ఎన్నికల ఫలితాలపై పరిశీలన జరపడంతోపాటు గెలిచిన అభ్యర్థులకు పలు సూచనలు చేయనున్నారు. అంతేకాకుండా.. హైదరాబాద్ వచ్చిన ఎమ్మెల్యేలతో సమావేశం కానున్నారు.

# సరకు రవాణాలో దక్షిణ మధ్య రైల్వే అత్యుత్తమ రికార్డు




మొదటిపేజీ తరువాయి..
సంవత్సరంలో నవంబర్ నెలతో పోలిస్తే ఈ నెలలో అత్యధిక పనితీరు కనబర్చింది. జోన్ నిరంతరం ప్రయాణీకుల రవాణాను పర్యవేక్షిస్తుంది, తద్వారా సాధ్యమయ్యే చోట ప్రత్యేక రైళ్లను ప్రవేశపెట్టడానికి మరియు నడపడానికి. దక్షిణ మధ్య రైల్వే 64 ప్రత్యేక రైళ్లను (342 ట్రిప్పులు) నిర్వహించింది. వీటిలో నవంబర్, 2023లో ఈ రైళ్ల ద్వారా 3.39 లక్షల మంది ప్రయాణికులు ప్రయాణించారు. అదనంగా, జోన్ అవకాశం మరియు డిమాండ్ ఉన్న చోట అదనపు కోచ్లతో రైళ్లను నిరంతరంగా పెంచుతోంది. ప్రయాణీకుల ఆదాయం పరంగా, జోన్ నవంబర్ 2023లో రూ. 469.40 కోట్ల ఆదాయాన్ని సాధించింది, ఇది గత సంవత్సరం (రూ. 436.46 కోట్లు) కంటే 7% ఎక్కువ. అదే సమయంలో, జోన్ కొత్త ట్రాఫిక్ స్ట్రీమ్లను మరియు కొత్త గమ్యస్థానాలను జోడిరచడం ద్వారా తన సరుకు రవాణా వ్యవస్థ ను విస్తృతం చేయడానికి ప్రాముఖ్యతనిస్తోంది. అదే సమయంలో ఇప్పటికే ఉన్న రద్దీని బలోపేతం చేస్తుంది. ఈ దిశలో నిరంతర ప్రయత్నం ఫలితంగా నవంబర్ నెలలో 11.573 ఎం.టి ల సరుకులను రవాణా చేయడం ద్వారా జోన్ అత్యుత్తమ సరుకు రవాణాను నమోదు చేసింది. ఇదే కాలంలో (10.479 ఎం.టి లు) గత సంవత్సరం సరుకు రవాణా లోడిరగ్ కంటే ఇది 10% ఎక్కువ. బొగ్గు, ఇనుప ఖనిజం, సిమెంట్, ఆహార ధాన్యాలు, ఎరువులు మొదలైన అన్ని వస్తువులలో సరుకు రవాణాలో మెరుగుదల స్పష్టంగా నమోదైంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ అద్భుతమైన ఆదాయాన్ని సాధించినందుకు గాను దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ అరుణ్ కుమార్ జైన్ అధికారులు మరియు సిబ్బంది, ఆపరేటింగ్, కమర్షియల్ టీమ్ను అభినందించారు. ఆర్థిక సంవత్సరం ముగిసేనాటికి అత్యుత్తమ పనితీరును సాధించేందుకు అన్ని డివిజన్లు, ప్రధాన కార్యాలయాల సిబ్బంది, అధికారులు ఒకే విధమైన పంథాను కొనసాగించాలని సూచించారు.

# సీఆర్‌పీఎఫ్ బలగాల ఆధీనంలోకి నాగార్జున సాగర్ ప్రాజెక్టు

తెలంగాణ వీణ, నాగార్జున సాగర్ : నాగార్జున సాగర్ ప్రాజెక్టును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దురాక్రమించిన నేపథ్యంలో అక్కడ తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడిన విషయం తెలిసిందే. ప్రాజెక్టు 13 గేటు వరకు తమదేనంటూ ఏపీ పోలీసులు బారికేడ్లు, ముళ్ల కంచెలు వేశాయి. దీంతో తెలంగాణ పోలీసులు కూడా ప్రాజెక్టు పరిసరాల్లో భారీగా మోహరించారు. ఈ నేపథ్యంలో ప్రాజెక్టు పర్యవేక్షణ బాధ్యతను కృష్ణా బోర్డు, కేంద్ర బలగాలకు అప్పగించాలన్న కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదకు ఏపీ, తెలంగాణ అంగీకరించాయి. దీంతో సీఆర్‌పీఎఫ్ బలగాలు డ్యామ్‌ను తమ ఆధీనంలోకి తీసుకుంటున్నాయి. ఉదయం 5 గంటల నుంచే ఒక్కో పాయింటును స్వాధీనం చేసుకుంటున్నాయి. కాగా, సాగర్ డ్యామ్ నుంచి కుడి కాలువకు నీటి విడుదల కొనసాగుతూనే ఉన్నది. ప్రస్తుతం 5 వేల క్యూసెక్కుల నీరు విడుదలవుతున్నది.కాగా, సాగర్ వివాదం నేపథ్యంలో కేంద్ర జలశక్తి శాఖ కార్యాలయంలో కీలక సమాశం జరుగుతున్నది. రెండు రాష్ట్రాల అధికారులతో కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి సమావేశమయ్యారు. కేంద్ర జలసంఘం, కేఆర్ఎంబీ అధికారులు నేరుగా హాజరుకాగా, ఇరు రాష్ట్రాల కార్యదర్శులు, సీఆర్‌పీఎఫ్, సీఐఎస్ఎఫ్ డీజీలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు. సాగర్, శ్రీశైలం డ్యాం, రిజర్వాయర్ల నిర్వహణ బాధ్యలు, వాటి పరిధిలో ఉన్న అనుబంధ ప్రాజెక్టులను కృష్ణా బోర్డుకు బదిలీచేసే అశంపై చర్చిస్తున్నట్లు సమాచారం.

# కౌంటింగ్ కు అంతా రెడీ

మొదటిపేజీ తరువాయి..
131 టేబుళ్లు, ఉంటాయి పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఎక్కువగా ఉంటే పోస్టల్ బ్యాలెట్ ఈవీఎం లెక్కింపు సమాంతరంగా కొనసాగుతుంది. ఓట్ల లెక్కింపు నేపథ్యంలో హైదరాబాద్, రాచకొండ, సైబరాబాద్ కమిషనరేట్ సహా రాష్ట్రంలోని కౌంటింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని పోలీసులు తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల సమీపంలో ఎలాంటి ఊరేగింపులు చేయవద్దని ఇప్పటికే పార్టీ కార్యకర్తలకు నాయకులకు సూచించారు. శాంతి భద్రతలకు విగాతం కలిగించేలా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు పోలీసులు.. ఓట్ల లెక్కింపు నుంచి ఎన్నికల ఫలితాల వెల్లడి వరకు బాధ్యత అంతా రిటర్నింగ్ అధికారి పైనే ఉంటుంది పార్టీ అభ్యర్థులు కౌంటింగ్ ఏజెంట్లు ఎలక్షన్ ఏజెంట్లను లెక్కింపు కేంద్రంలోకి అనుమతిస్తారు రిటర్నింగ్ అధికారి. ఒక్కో కౌంటింగ్ కేంద్రంలో 14 మందిని ఉంచకుండా కౌంటింగ్ ఏజెంట్లను అనుమతిస్తారు. ఈవీఎంలు ట్యాంపర్ కాలేదని దాని సీల్ సక్రమంగా ఉందని లెక్కింపు సిబ్బంది కౌంటింగ్ ఏజెంట్లు నిర్ధారించుకుంటారు. ఒకవేళ ఈవీఎంలు సక్రమంగా లేవని భావిస్తే ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయాల్సి ఉంటుంది. ప్రతి కౌంటింగ్ టేబుల్ మీద బ్లూ పాయింట్ పెన్ ఫారం 17 సి లోని పార్ట్ 2 పేపర్ ఉంచాలి. కౌంటింగ్ కు ముందు 17 సి ఫారం ఆధారంగా పోలైన ఓట్లు ఈవీఎంలలో నిక్షిప్తమైన ఓట్లు సమానంగా ఉన్నాయో లేదో సరి చూసుకుంటారు. వాటిని నోట్ చేసుకోవడంతో పాటు వివిధ పార్టీల ఏజెంట్లకు కూడా చూపించి వారి సంతకాలు తీసుకుంటారు. ఆ తర్వాత ఈవీఎంల సీళ్లు తొలగించి రిజల్ట్ బటన్ నొక్కుతారు. అప్పుడు ఒక్కో అభ్యర్థికి ఆ ఈవీయంలో ఎన్ని ఓట్లు వచ్చాయో తెలుస్తోంది. ఆ గణాంకాలను నోట్ చేసుకుంటారు.ఒక్కో రౌండ్ లో ఏ అభ్యర్థికి ఎన్ని ఓట్లు వచ్చాయో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బోర్డుపై రాసి ప్రకటిస్తారు. ఇలా ప్రతి కౌంటింగ్ టేబుల్ వద్ద సూపర్వైజర్, అసిస్టెంట్ సూపర్వైజర్, మైక్రో అబ్జర్వర్లు ఉంటారు. ఈ లెక్కింపు ప్రక్రియ అంతా పార్టీల ప్రతినిధులు ఏజెంట్ల సమక్షం



లోనే కొనసాగుతోంది. రౌండ్ ఫలితాన్ని వారు సంతృప్తి చెందిన తర్వాతే వెల్లడిస్తారు. ఎన్నికల సంఘం పరిశీలికుడు మాత్రమే కౌంటింగ్ కేంద్రం లోపల ఫోన్ వినియోగించుకోవడానికి అర్హులు.. మిగిలిన వారు ఫోన్ తీసుకెళ్లడానికి అనుమతి లేదు. ఇలా ఎన్నికల లెక్కింపును వీడియో తీసి వాటిని సీడీలలో భద్రపరుస్తారు. ఈ విధంగా భారీ భద్రత నడుమ కౌంటింగ్ కొనసాగనుంది.

# అప్పుడే సీఎం పంచాయితీ షురూ

తెలంగాణ వీణ, హైదరాబాద్ :తెలంగాణ రాజకీయాలు ఊహించని మలుపులు తిరుగుతున్నాయి. పోలింగ్ పూర్తయింది. అధిక ఎగ్జిట్ పోల్స్ కాంగ్రెస్ పార్టీకి ఎక్కువ సీట్లు ఇస్తున్నాయి. కానీ కొన్ని హంగ్ ను అంచనా వేస్తున్నాయి. అందుకే ఫలితాలు ఎలా వస్తే ఎలా స్పందించాలన్న దానిపై ముందుగానే అన్ని రాజకీయ పార్టీలు ప్లాన్ బీ రెడీ చేసుకుంటాయి. అదీ తేడా కొడితే ఏం చేయాలన్నదానిపై ప్లాన్ సీ కూడా రెడీ చేసుకుంటాయి. బీఆర్ఎస్‌కు ఓ ప్లాన్ ఉంది. బీఆర్ఎస్ వెనుక కావాలనుకుంటే.. బీజేపీ, మజ్లిస్ ఉంటాయి. మరి కాంగ్రెస్ కు ప్లాన్ బీ ఉందా ? సింపుల్ మెజార్టీ వస్తే కాంగ్రెస్ లో ముఖ్యమంత్రి అభ్యర్థులు సైలెంట్ గా ఉంటారా ?. కాంగ్రెస్ పార్టీకి మెరుగైన ఫలితాలు వస్తాయన్న నమ్మకం ఏర్పడిరది. కానీ 61 సీట్లు వస్తే కాంగ్రెస్ గెలిచినట్లే కానీ ఓడిపోవడానికి ఎక్కువ అవకాశం ఉంది. ఎందుకంటే కాంగ్రెస్‌లో సీఎం అభ్యర్థులు ఎక్కువ మరి. తెలంగాణ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ నుంచి సీఎం అభ్యర్థులం మేమే అనే ప్రకటనలు కనీసం అరడజన్ మంది నేతల నుంచి వచ్చాయి. రేవంత్ రెడ్డి సీఎం రేసులో ఫ్రంట్ రన్నర్ గా ఉంటారు. ఆ తర్వాత దళిత కోటాలో మల్లు భట్టి విక్రమార్క్ కూడా ఉన్నారు. ఆయన పాదయాత్ర కూడా చేశారు. ఇక కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా సోనియా గాంధీ తననే సీఎంను చేస్తారని కాంగ్రెస్ లో తన కంటే సీనియర్లు ఎవరూ లేరన్నారు. మరికొంత మంది నేతలు కూడా ఉన్నారు . ముఖ్యంగా కోమటి రెడ్డి వెంకటరెడ్డి ముఖ్యమంత్రి పదవి కోసం తాను చేయాల్సినదంతా చేస్తారు. ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడూ చాన్స్ రాదని ఆయనకు తెలుసు. భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తమకు ప్లాన్ బీ ఉందని ఆయన పరోక్షంగా చెబుతున్నారు. కేసీఆర్




మూడో సారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడతారని ఆయన గట్టిగా చెబుతున్నారు. ఈ నమ్మకం వెనుక ఉన్న కారణం గెలిచే ఎమ్మెల్యేలు కాంగ్రెస్ వైపు నుంచి తమ వద్దకు వస్తారన్న నమ్మకమే కావొచ్చని అంచనా వేస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీకి అన్ని ఎగ్జిట్ పోల్స్ లో కనీసం 40 నుంచి యాభై సీట్లు ఇచ్చారు. అంటే ప్రభుత్వ ఏర్పాటుకు మహా అయితే ఓ పది, పదిహేను స్థానాల లోటు ఏర్పడవచ్చు. తెలంగాణ అసెంబ్లీలో మొత్తం 119 సీట్లు ఉన్నాయి. సాధారణ మెజార్టీ రావాలంటే 60 అసెంబ్లీ స్థానాలు సాధించాల్సి ఉంటుంది. ఈ విషయంలో భారత రాష్ట్ర సమితికి ప్రత్యేకమైన అడ్వాంటేజ్ ఉంది. ఆ పార్టీకి 60 సీట్ల అక్కర్లేదు. 53 సీట్లు సాధిస్తే.. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలుగుతుంది. ఎందుకంటే.. మజ్లిస్ పార్టీ బీఆర్ఎస్‌కు ఏకపక్షంగా మద్దతు పలుకుతుంది. అంటే బయట నుంచి కొంత మంది మద్దతు పొందితే ప్లాన్ బీ అమలు చేయవచ్చు. కాంగ్రెస్ పార్టీని అధికారం చేపట్టనివ్వకూడదన్నది బీజేపీ లక్ష్యం. అందు కోసం బీఆర్ఎస్ పార్టీతో కలవడానికి లేదా ఆ పార్టీకి ఏ రకంగా అయినా సహకరించడానికి సిద్ధంగా ఉంటుంది. బీజేపీకి కొన్ని ఎగ్జిట్ పోల్స్ పది వరకూ ఇచ్చాయి. కొన్ని నాలుగైదు సీట్లు ఇచ్చాయి. మజ్లిస్ కన్నా ఎక్కువ సీట్లు వస్తే బీఆర్ఎస్ తో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలిగితే.. ఆ రెండు పార్టీలు కలిసే చాన్స్ ఉంటుంది. బీజేపీ ప్లాన్ కూడా అదే అని ఇప్పటికే ఓ క్లారిటీ ఉంది. మజ్లిస్, బీజేపీతో కలిసినా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేని సందర్భంలో బీఆర్ఎస్ ముందున్న ఒకే ఒక్క దారి కాంగ్రెస్ పార్టీని చీల్చడం. ఇప్పటికే రెండు సార్లు సీఎం కేసీఆర్ .. కాంగ్రెస్ ఎల్పీని బీఆర్ఎస్ లో విలీనం చేసుకున్నారు. అయితే అప్పట్లో కాంగ్రెస్ బలం పరిమితంగా ఉంది కాబట్టి అది సాధ్యమయింది. ఇప్పుడు సాధ్యమవుతుందా అంటే.. కాంగ్రెస్ లో రేవంత్ రెడ్డి వ్యతిరేకుల్ని చేరదీయడం ద్వారా సాధ్యమవుతుందని అంచనా వేస్తున్నారు. రేవంత్ రెడ్డి తెలంగాణ కాంగ్రెస్ బలోపేతం కావడంలో కీలక నేత. ఇప్పుడు మెజార్టీ వస్తే హైకమాండ్ కూడా .. ఆయనకే సీఎం పదవి ఇస్తుంది. పార్లమెంట్ ఎన్నికల్లో విజయం వారికి కీలకం. అయితే రేవంత్ రెడ్డి కింద మేము పని చేయడం ఏమిటి అన్న భావనలో కాంగ్రెస్ పార్టీ సీనియర్లు ఉంటారు. ముఖ్యంగా కోమటిరెడ్డి అదే భావనను చాలా సార్లు వ్యక్తం చేశారు. తానే కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నని.. తనను కాదని ఎవరికీ సీఎం పదవి ఇచ్చే అవకాశం లేదంటున్నారు. అలా కాదంటే.. తనతో ఉన్న ఆరేడుగురు ఎమ్మెల్యేతో ఆయన తన దారి తాను చూసుకోవచ్చు. ఇతర సీనియర్ల పరిస్థితి కూడా అదే కావొచ్చు. అందకే తెలంగాణ ఫలితాల్లో సాధారణ మెజార్టీ వచ్చినా అసలు పరీక్ష కాంగ్రెస్ పార్టీకే ఎదురవుతుంది. తెలంగాణ ప్రజలు ఇప్పటి వరకూ అస్పష్టమైన తీర్పు ఇవ్వలేదు. ఈ సారి కూడా అలాగే తీర్పు ఇచ్చినా కాంగ్రెస్ లో గెలిచే వారిపైనే సందేహాలు ఉన్నాయి. దీనికి గత చరిత్రే కారణం.

# తెలంగాణ యువ పర్వతారోహకుడికి రాచకొండ సీపీ అభినందన

తెలంగాణవీణ, మల్కాజిగిరి ; ఆస్ట్రేలియా లోని ఎత్తయిన కోషియాస్కో పర్వతాన్ని అధిరోహించిన తెలంగాణ యువపర్వతారోహకుడు భూక్యా యశ్వంత్ ను రాచకొండ కమిషనర్ డిఎస్ చౌహన్ అభినందించారు. భారత జాతీయ జెండాతో పాటుగా పర్వతారోహకుడిగా మరిన్ని విజయాలు సాధించడానికి ఎంతో తోడ్పాటు అందిస్తున్న రాచకొండ కమిషనర్ డి ఎస్ చౌహాన్ ఫోటోను యశ్వంత్ కోషియాస్కో పర్వతం మీద ప్రదర్శించడం గమనార్హం. రాచకొండ సిపి చౌహన్ పర్వతాలు ఎక్కడానికి ప్రోత్సాహం అందించారని, సీపీ మీద అభిమానంతో ఆయన ఫోటో ప్రదర్శించానని యశ్వంత్ తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పర్వతారోహణ ఎన్నో సవాళ్లతో కూడుకున్న పని అని, ఎంతో కష్టతరమైనదని అన్నారు. అటువంటి రంగంలో గొప్ప విజయాలు సాధించడం ఎంతో గర్వకారణం అన్నారు. ప్రపంచంలోని మరిన్ని ప్రఖ్యాత పర్వతాలను నిరంతర శ్రమతో దిగ్విజయంగా అధిరోహించి దేశానికి, రాష్ట్రానికి మరింత పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. మరిన్ని పర్వతాలు అధిరోదించడానికి ఆయనకు ఎల్లపుడూ అండగా ఉంటామని తెలిపారు.





# 23న సామూహిక విష్ణు సహస్రనామ పారాయణం

తెలంగాణవీణ, మల్కాజిగిరి ; ఈనెల 23వ తేదీ ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మల్కాజిగిరి లోని బృందావన్ గార్డెన్స్ లో ద్వితీయ వార్షిక ద్వాదశ ఆవృతి సామూహిక విష్ణు సహస్రనామ పారాయణం నిర్వహిస్తోన్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను శనివారం మల్కాజిగిరి సీఐ ప్రవీణ్ కుమార్ కన్యకా పరమేశ్వరి ఆలయ ప్రాంగణంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ ధర్మ పరిరక్షణకు ఆధ్యాత్మిక చింతన పెంపొందేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. విదేశాల్లో సైతం రోగులకు స్వాంతన చేకూరడానికి అక్కడి వైద్యులు విష్ణు సహస్రనామ పారాయణం లలితా సహస్రనామ పారాయణం వినిపిస్తున్నారని ఇదే మంచి ఫలితాలను సాధించిందని సైంటిఫిక్ గా రుజువు అయిందన్నారు .మన భావితరాలకు కూడా ఈ నామాలు ఉచ్చరించడం నేర్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో దుర్గారామ్, ప్రభు గుప్త, సుధాకర్ గుప్తా ,ఉష తదితరులు పాల్గొన్నారు .



# నీలం మధుకు పుట్టినరోజు శుభాకాంక్షలు



తెలంగాణ వీణ,మార్కుక్ మండలం: సిద్దిపేట్ జిల్లా పటాన్ చెరువు నియోజకవర్గానికి కాబోయే ఎమ్మెల్యే ముదిరాజ్ ముద్దుబిడ్డ తెలంగాణ ముదిరాజ్ టైగర్ అన్నా అంటే నేను ఉన్నాను అని ప్రజల్లో నుంచి పుట్టిన ప్రజా నాయకుడు రెండు తెలుగు రాష్ట్రాలలో చెరగని ముద్ర వేసుకున్న, ముదిరాజ్ టైగర్ నీలం మధు ముదిరాజ్ కి శుభాకాంక్షలు తెలిపిన.ముదిరాజ్ నాయకులు గజ్వేల్ నియోజకవర్గం కో కన్వీనర్ మన్నె శ్రీనివాస్ ముదిరాజ్ ములుగుమండల ముదిరాజ్ కమిటీ సలహాదారుడు కొందు నర్సింలు ప్రచార కార్యదర్శి దొంతర బోయిన రామకృష్ణ మరియు హరి వర్ధన్ బిక్షపతి రెడ్డి,తదితరులు పాల్గొన్నారు

## బలపడిన తుపాను..

# అధికారులు అప్రమత్తం

తెలంగాణ వీణ, విజయవాడ : బంగాళాఖాతంలో ఏర్పడనున్న తుపాను కోస్తాంధ్రపై పడగ విప్పనుంది. రాయలసీమలోనూ పెను ప్రభావం చూపనుంది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. పరిస్థితిని నిరంతరం సమీక్షిస్తోంది. రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో కంట్రోల్ రూమ్లు ఏర్పాటు చేసింది. తాడేపల్లిలో రాష్ట్ర కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, ఫోన్ నంబర్లను ప్రజలకు అందుబాటులోకి తెచ్చింది. విపత్కర పరిస్థితుల్లో ప్రజలను రక్షించేందుకు ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధం చేసింది. నైరుతి బంగాళాఖాతంలో కొనసాగుతున్న వాయుగుండం శుక్రవారం రాత్రి నెల్లూరుకు ఆగ్నేయంగా 790, బాపట్లకు దక్షిణ ఆగ్నేయంగా 860, మచిలీపట్నానికి దక్షిణ ఆగ్నేయంగా 850 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది. ఇది పశ్చిమ వాయవ్య దిశగా పయనిస్తూ శనివారం నాటికి తీవ్ర వాయుగుండంగా మారింది. అనంతరం పశ్చిమ వాయవ్య దిశగా కదులుతూ ఆదివారం నాటికి తుపానుగా బలపడుతుంది. ఆపై వాయవ్య దిశగా పయనిస్తూ ఈనెల 4వ తేదీకి దక్షిణ కోస్తాంధ్ర తీరానికి చేరుకుంటుంది. అనంతరం ఉత్తర దిశగా కదులుతూ ఐదో తేదీ ఉదయం నెల్లూరు ? మచిలీపట్నం మధ్య తీరాన్ని దాటే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) వెల్లడిరచింది.

## ఛత్తీస్గఢ్లో పంజా విసిరిన నక్సలైట్లు

మావోయిస్టులు అమర్చిన బాంబు పేని సిఆర్పిఎఫ్ జవాన్లకు గాయాలు

తెలంగాణ వీణ, దంతేవాడ : ఛత్తీస్గఢ్ లోని దంతేవాడలో శనివారం ఉదయం మావోయిస్టులు ఐఈడీ బాంబును పోలీసులే లక్ష్యంగా పేల్చారు. ఘటనలో ఇద్దరు సిఆర్పిఎఫ్ జవాన్లకు, మరోక వ్యక్తికి గాయాలయ్యాయి. గత ఏడాది ప్రాణాలు కోల్పోయిన 54 మంది నక్సలైట్ల జ్ఞాపకార్థం శనివారం నుంచి డిసెంబర్ 8 వరకు పీఎల్జీఏ వారోత్సవాలు జరుపుకుంటున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మావోయిస్టులు కరపత్రాలను విడుదల చేశారు. కొన్ని చోట్ల పోస్టర్లను అంటించారు. అప్రమత్తమైన జవాన్లు శనివారం ఉదయం పీఎల్జీఏ వారోత్సవాలకు సంబంధిచిన పోస్టర్లను ఆ ప్రాంతం నుండి తొలగించే సమయంలో జవాన్లు టార్గెట్ గా ఐఈడీ పేలుడుకు పాల్పడ్డారు. ఈ పేలుడులో సీఆర్పీఎఫ్ 195 బెటాలియన్కు చెందిన ఇద్దరు జవాన్లకు, అలానే ఒక మీడియా వ్యక్తికి గాయాలయ్యాయి. కాగా గాయపడిన సీఆర్పీఎఫ్ జవాన్లను చికిత్స నిమిత్తం సమీప ఆరోగ్య కేంద్రానికి తరలించారు. జవాన్ల పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.

## ఈ నెల 6 న నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టులపై వీడియో కాన్ఫరెన్స్

**పాల్గోననున్న ఇరురాష్ట్రాల ఉన్నతాధికారులు**

తెలంగాణ వీణ, విజయవాడ : కృష్ణా జలాల పంపకం వివాద పరిష్కారం మరియు నాగార్జున సాగర్,శ్రీశైలం ప్రాజెక్టుల నిర్వహణ,కృష్ణానది నీటి యాజమాన్య బోర్డు ద్వారా నిర్వహణ అంశాలపై ఈనెల 6వ తేదీన కేంద్ర జలశక్తి శాఖ ఎపి,తెలంగాణా రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, జల వనరుల శాఖ అధికారు లతో కేంద్ర జలశక్తి శాఖ వీడియో సమావేశం నిర్వహించనుంది. ఈ అంశాలపై శనివారం ఢల్లీ నుండి కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీ వీడియో సమావేశంలో పాల్గోన్నారు. తెలంగాణా సిఎస్ శాంతి కుమారి ఈరోజు సమావేశానికి హాజరు కాలేనని 5వ తేదీకి సమావేశాన్ని మార్చాలని కోరారని కావున ఇరు రాష్ట్రాల అధికారులతో ఈనెల 6వ తేదీన వీడియో సమావేశం నిర్వహింస్తామని అన్నారు. అన్ని అంశాలను కూలంకుషంగా చర్చించి ఈసమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు.అప్పటి వరకూ ఇరు రాష్ట్రాలు పూర్తి సంయవనం పాటించాలని కార్యదర్శి ముఖర్జీ సూచించారు.

## దుర్గమ్మను దర్శించుకున్న టిడిపి అధినేత చంద్రబాబు దంపతులు



తెలంగాణ వీణ, విజయవాడ : పీ అధినేత చంద్రబాబు నాయుడు దంపతులు శనివారం నాడు ఇంద్రకీలాద్రిలోని దుర్గమ్మను దర్శించుకున్నారు. చంద్రబాబు మాట్లాడుతూ మానవ సంకల్పానికి దేవుని ఆశీస్సులు కోసం ఈ యాత్రకు శ్రీకారం చుట్టాను. ఆదివారం సింహాచలం దర్శనం చేసుకుని, 5న శ్రీశైల దర్శనం, అనంతరం దర్గా కు కూడా వెళతాను. అనంతరం భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానని అన్నారు. రాష్ట్రంలో మరల పూర్వ వైభవం వచ్చి ప్రజలకు న్యాయం జరిగేలా ఆశీర్వచనం ఇవ్వమని కోరాను. నా శేష జీవితం ప్రజలకు అంకితం. ఈ నాలుగు రోజులు రాజకీయాలు మాట్లాడను. ఈ కలియుగంలో త్వరగా ప్రతీదీ మర్చిపోతాం.. ఇబ్బంది పెడితే మర్చిపోం. గచ్చిబౌలీలో జరిగిన ఐటీ ఉద్యోగుల సమీకరణకు ఏకగ్రీవంగా అందరూ వచ్చారు. నా బాగు కోరి అందరూ అనునిత్యం ప్రార్థించారు, కొంతమంది ప్రాణ త్యాగాలు చేసారు. శుక్రవారం నాడు కలియుగంలో ధర్మాన్ని పరిరక్షించడానికి వచ్చిన వెంకటేశ్వర స్వామిని ధర్మాన్ని కాపాడటానికి దర్శనం చేసుకున్నా. ఇవాళ శక్తి స్వరూపిణి దుర్గమ్మ దర్శనం చేసుకుని దుష్టుల్ని శిక్షించమని కోరాను. నా కష్టంలో భారతీయులంతా స్పందించారు. విదేశాల్లో సైతం నాకోసం ప్రార్ధనలు చేసారని అన్నారు.

## జాపై విరుచుకుపడిన ఇజ్రాయెల్..

**178 మంది పాలస్తీనా ప్రజల మృతి**



తెలంగాణ వీణ, గాజా : హమాస్తో ఏడు రోజుల కాల్పుల విరమణ ఒప్పందం ముగిసిన వెంటనే గాజాపై ఇజ్రాయెల్ విరుచుకుపడిరది. హమాస్ ను తుద ముట్టించేంత వరకు యుద్ధాన్ని ఎట్టి పరిస్థితుల్లో ఆపేది లేదన్న ఇజ్రాయెల్ ప్రధాని బెంజమెన్ నెతన్యాహూ మాటలను నిజంచేస్తూ.. ఆ దేశ సైన్యం గాజా స్ట్రిప్పై బాంబుల వర్షం కురించింది. దీంతో కాల్పుల విరమణ ముగిసిన తర్వాత ఇజ్రాయెల్ సైన్యం జరిపిన దాడుల్లో ఇప్పటి వరకు 178 మంది పాలస్తీనా ప్రజలు మరణించినట్లు గాజా ఆరోగ్యశాఖ ప్రకటించింది. పెద్ద సంఖ్యలో పౌరులు గాయపడినట్లు తెలిపింది. ఈ దాడులతో గాజాలో మళ్లీ ఆసుపత్రుల్లో దారుణపరిస్థితులు ఏర్పడుతాయని ఐక్యరాజ్య సమితికి చెందిన పలు సంస్థలు హెచ్చరికలు జారీ చేశాయి.ఇజ్రా యెల్`హమాస్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం అక్టోబర్ 24న జరిగింది. మొదట నాలుగు రోజులే ఒప్పందం చేసుకున్నప్పటికీ, తర్వాత బందీల విడుదల కోసం మరో మూడు రోజులు పెంచారు. దీంతో ఇరువైపుల నుంచి దాడులు జరగలేదు. ఈ ఏడు రోజుల్లో గాజాకు మానవాతా సాయం అందడంతోపాటు ఇరుపక్షాల మధ్య బందీల విడుదల జరిగింది. అయితే గడువు శుక్రవారం ఉదయంతో ముగియడంతో కాల్పుల విరమణను ఇంకొన్నిరోజులపాటు కొనసాగించాలని అంతర్జాతీయ సమాజం నుంచి ఒత్తిడి వచ్చినప్పటికీ కాల్పులు మళ్లీ ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో గాజాలో మరోసారి మారణహోహం కొనసాగుతున్నది.

# సీబీఎస్ఈలో మార్కులుండవు




తెలంగాణ వీణ, న్యూఢిల్లీ : సీబీఎస్ఈ 10, 12వ తరగతుల పరీక్ష ఫలితాలకు సంబంధించి సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ కీలక ప్రకటన చేసింది. ఇకపై 10, 12వ తరగతి పరీక్షల ఫలితాల్లో భాగంగా ఎటువంటి డివిజన్, డిస్టింక్షన్ ప్రకటించబోమని తెలిపింది. వీటితోపాటు మార్కుల శాతాన్ని కూడా వెల్లడిరచమని స్పష్టంచేసింది. సీబీఎస్ఈ బోర్డు పరీక్షల్లో మార్కుల శాతాన్ని గణించే విధానం గురించి తెలియజేయాలంటూ కొందరు విద్యార్థుల నుంచి వచ్చిన విజ్ఞప్తులపై సీబీఎస్ఈ ఈ విధంగా స్పందించింది. ఒకవేళ విద్యార్థి ఐదు కంటే ఎక్కువ సబ్జెక్టులను ప్రస్తావిస్తే.. వాటిలో 5 ఉత్తమ సబ్జెక్టులను గుర్తించడంపై సదరు ఇన్స్టిట్యూట్ లేదా నియామక సంస్థ నిర్ణయం తీసుకోవచ్చని సీబీఎస్ఈ ఎగ్జామినేషన్ కంట్రోలర్ సన్యమ్ భరద్వాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉన్నత విద్యకో?సం ఆ వివరాలు అవసరమని భావిస్తే.. ఆ విద్యార్థి చదివిన విద్యా సంస్థ ఆ మార్కులు, మార్కుల శాతం, డిస్టింక్షన్ తదితర వివరాలను అందిస్తుందని తెలిపింది. వివిధ వర్గాల నుంచి వచ్చిన అభ్యర్థనల మేరకు సీబీఎస్ఈ బోర్డు ఈ కీలక నిర్ణయం తీసుకుంది. 10వ తరగతి, 12వ తరగతి బోర్డు పరీక్షలు రాసే విద్యార్థుల మార్కుల శాతాన్ని గణించే పద్ధతిని వివరించాలని సీబీఎస్ఈ కి పెద్ద ఎత్తున విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యావేత్తల నుంచి అభ్యర్థనలు వచ్చాయి. దాంతో, ఈ వివరాలను సీబీఎస్ఈ పరీక్షల కంట్రోలర్ డాక్టర్ సన్యాం భరద్వాజ్ అధికారిక పత్రికా ప్రకటన ద్వారా వెల్లడిరచారు. సీబీఎస్ఈ బైలాస్లో సబ్సెక్షన్ 40.1 చాప్టర్7 ప్రకారం విద్యార్థులకు డివిజన్, డిస్టింక్షన్ లేదా అగ్రిగేట్ ఇవ్వకూడదని నిర్దేశిస్తుంది. దీనిపై విద్యార్థులకు ఏమైనా సందేహాలుంటే 011`225092 56`59, 22041807`08 ఫోన్ నెంబర్లలో సంప్రదించవచ్చు. ఇదిలా ఉండగా.. వచ్చేఏడాది(2024) నిర్వహించనున్న సీబీఎస్ఈ 10, 12వ పరీక్షలకు సంబంధించిన డేటా షీట్(పరీక్షల షెడ్యూలు) విడుదలకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. త్వరలోనే పరీక్షల షెడ్యూలులోపాటు, ప్రాక్టికల్ పరీక్షల షెడ్యూలును కూడా ప్రకటించనున్నారు. విద్యార్థులు పరీక్షల వివరాలను తెలుసుకునేందుకు క్రమం తప్పకుండా వెబ్సైట్ చూడాలని అధికారులు సూచించారు.విద్యార్థుల మార్కులకు సంబం ధించి డివిజన్లు, డిస్టింక్షన్లను ప్రకటించకూడదని సీబీఎ స్ఈ తీసుకున్న నిర్ణయాన్ని విద్యావేత్తలు స్వాగతిస్తున్నా రు. ఈ నిర్ణయం నూతన విద్యా విధానం లో భాగంగా సీబీఎస్ఈ తీసుకుంది. ఈ నిర్ణయం విద్యార్థులపై విద్యాపరమైన ఒత్తిడిని తగ్గించడంతో పాటు, వారిని సమగ్ర విద్యా సముపార్జన దిశగా ప్రోత్సహిస్తుంది. పరీక్షలు, మార్కుల ఒత్తిడి విద్యార్థుల మానసిక ఆరోగ్యంపై చూపే ప్రభావం గణనీయమైనదని, సీబీఎస్ఈ తీసుకు న్న తాజా నిర్ణయంతో విద్యార్థులపై ఒత్తిడి చాలావరకు తగ్గుతుందని విద్యావేత్తలు భావిస్తున్నారు.మరోవైపు, ఈ నిర్ణయం విద్యార్థుల్లో పోటీతత్వాన్ని దెబ్బతీస్తుందనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. విద్యార్థుల్లో పోటీ తత్వం దెబ్బతినడం, అధిక మార్కులు సాధించాలన్న స్ఫూర్తి కొరవడడం, మంచి ఫలితాలు సాధించి గుర్తిం పు పొందే అవకాశం లేకపోవడంతో ఆసక్తి తగ్గిపోవడం.. వంటి సమస్యలు ఉత్పన్నమవుతాయని ఆందోళ న వ్యక్తం చేస్తున్నారు. 2020 జాతీయ విద్యావిధానానికి అనుగుణంగా.. సీబీఎస్ఈ పరీక్షల విధానంలో మా ర్పులు చేయాలని నేషనల్ కరికులమ్ ఫ్రేమ్వర్క్ ముసా యిదా కమిటీ ప్రతిపాదించిన సంగతి తెలిసిందే. రెండు టర్ముల్లో పరీక్షలను సీబీఎస్ఈ 12వ తరగతిలో నిర్వ హించే విధానం మళ్లీ రానుంది. గత సంవత్సరం 10, 12 తరగతుల వార్షిక ఫలితాల మార్కులను పరిగణనలోకి తీసుకుంటారు. 11, 12 తరగతుల కోసం ప్రస్తుతం పాఠ్యాంశాలను సైన్స్, ఆర్ట్స్/హ్యుమానిటీస్, కామర్స్లుగా విభజిస్తున్న క్రమంలో.. ఈ విధానాన్ని తొలగించాలని కమిటీ ప్రతిపాదించింది. ఇలా బోర్డు పరీక్షలో తొలి సంస్కరణను 2005లో చేపట్టారు. మళ్లీ 2009లో పదో తరగతికి సీసీఈ (కంటిన్యువస్, కాంప్రెహెన్సివ్ ఎవల్యూషన్) విధానాన్ని ప్రవేశపెట్టారు. 2017లో మళ్లీ.. ఇలాంటి విధానాన్ని తొలగించి మళ్లీ పాత విధానాన్నే అమలు చేశారు. కరోనా సంద ర్భంగా.. 10, 12 తరగతుల వార్షిక పరీక్షలను ఏడాదికి రెండు విడతలుగా నిర్వహించారు. మళ్లీ గతేడాది నుంచి ఒకే పరీక్ష నిర్వహించేలా పాత పద్ధతిని అమలు చేశారు. గణితం అంటే విద్యార్థులకు భయం ఉంటుంది.

## బెనర్జీ హత్యాయత్నం కేసులో నిందితులు



తెలంగాణ వీణ, ప్రొద్దుటూరు : సెప్టెంబర్ నెలలో నందం సుబ్బయ్య హత్య కేసులో నిందితుడైన బెనర్జీ పై జరిగిన హత్యాయత్నం కేసులో ప్రధాన ముద్దాయిలైన భరత్ కుమార్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డిలను శనివారం ఉదయం మూడవ పట్టణ ఇన్స్పెక్టర్, సిబ్బంది అరెస్టు చేసినట్లు ఇన్చార్జి డిఎస్పి నాగరాజు పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి వెల్లడిరచారు. తరచుగా ఇరు పార్టీల నాయ కులు పాత్రికేయుల సమావేశాలు ఏర్పాటు చేసి సమావేశాలలో మాటలు తారాస్థాయికి చేరటం వలన, బెనర్జీ పలుమార్లు ముద్దాయిలను బెదిరించినట్లు, పథకం ప్రకా రం సాధికార సామాజిక బస్సుయాత్ర ను అదును చేసు కుని ప్రొద్దుటూరు టిడిపి ఇన్చార్జ్ ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు గాంధీ రోడ్డుపై బెనర్జీని ముద్దాయిలైన రామ్మోహన్ రెడ్డి భరత్ కుమార్ రెడ్డిలు అతని బైకును ఢీ కొట్టి, అందుబాటులో ఉన్న కొడవలితో దాడి హత్యా ప్రయత్నం చేసి ఆపై బైకుపై పరారయ్యారని వెల్లడిరచా రు. శనివారం ఉదయం వీరి అరెస్టును ధ్రువీకరించిన డిఎస్పి, భరత్ కుమార్ రెడ్డి వద్ద నుండి నాలుగు సెల్ ఫో న్లు రెండు సిమ్ కార్డులు, రామ్మోహన్ రెడ్డి వద్ద నుండి ఒక సెల్ ఫోను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకునేందుకు నిందితులు సెల్ఫో న్లు సిమ్ కార్డులు కొనుగోలు చేసినట్లు తెలియజేశారు. రాయచోటికి చెందిన సిద్ధారెడ్డి అనే వ్యక్తి అలాగే మరికొందరు ముద్దాయిలకు సహకరించి వారికి వాహ నాలు, ఆర్థిక సాయం చేసినట్లు తమ విచారణలో తేలిం దని, త్వరలో వారిని కూడా విచారించి వారిపై చట్టపరమై న చర్యలు తీసుకుంటామని తెలిపారు. ముద్దాయిలను అరెస్టు చేయడంలో చాకచక్యంగా వ్యవహరించిన ఇన్స్పె క్టర్ అలాగే సిబ్బందిని డిఎస్పీ నాగరాజు అభినందించారు. అలాగే ముద్దాయిలను రిమాండ్ కు తరలిస్తున్నట్లు ఆయన తెలియజేశారు.

## కొల్లు రవీంద్రపై మండిపడ్డ మాజీమంత్రి పేర్ని నాని



తెలంగాణ వీణ, మచిలీపట్నం : కొల్లు రవీంద్ర కు దేవుడు ఒక శాపం యిచ్చాడు సిగ్గు లేకుండా మాట్లాడటం. బందరు అభివృద్ధిలో నువ్వు చేసింది ఏమిటో నేను చేసింది ఏమిటో శ్వేత పత్రం విడుదల చేద్దామా అని మాజీ మంత్రి పేర్ని నాని టీడీపీ నేత కొల్లు రవీంద్రపై మండిపడ్డారు. సామాజిక సాధికారిక యాత్ర విజయంతం పై పట్టలేనంత కోపం ఈర్ష్య,ద్వేషం తో తన కడుపు మంట అంత అబద్ధాలు మాట్లాడుతూ తీర్చుకుంటు న్నాడు. మదరాసు స్థలంపై ఒక సంస్థకు యిచ్చే స్థలం ఒక వ్యక్తి పేరు మీద అదికూడా మి పార్టీ కౌన్సిలర్ కుమారుడి పేరు మీద యిచ్చావు. పోర్ట్ విషయంలో కట్టని పోర్ట్ కి 8.70 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టావ్, కనీసం పైలాన్ కట్టిన స్థలం కూడా ఒక పేద రైతు వద్ద బల వంతంగా లక్కున్నారు. పేద ప్రజల స్థలాలు తీసుకొని 11 వేల ఏకరాలలో పోర్ట్ అని ఎలక్షన్ కోడ్ వచ్చే 10 రోజుల ముందు శంఖుస్థాపన చేశావ్. మెడికల్ కాలేజీ నా హాయం అంటున్నావు ఏ మాత్రం సిగ్గు లేకుండా మాట్లాడుతున్నావ్, కనీసం ఒక్క జీఓ అయిన యిచ్చావా అయితే చూపించని అన్నారు. ఈరోజు పోర్ట్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి అంటే పేర్ని నాని,జగన్మోహన్ రెడ్డి చలువ కదా. ఎవరో బ్రతుకుదేరువు కోసం వచ్చిన ఒకడు రాసిన స్క్రిప్ట్ నీ చదువుతూ అబద్ధాలు చెప్పడం కాదు. యిప్పటి వరకు బస్సు యాత్ర బాగానే జరిగింది అని అనుకుంటున్నాము, కానీ నీ ఏడుపు చూసి బ్రహ్మాండంగా జరిగిందని అనుకుంటున్నాము. సిగ్గులేని రాజకీయాలు ఆపి నిజాయితీ రాజకీయాలు చేయండి. నేను నా కొడుకుని క్రొత్తగా ప్రమోట్ చేసుకోవడం ఏంటి గత నాలుగు సంవత్సరాలుగా పార్టీ బాధ్యతలు నిర్వహిస్తున్నాడు, ఈ నియోజకవర్గానికి పార్టీకి ఇంఛార్జి గా వున్నాడు కాబట్టి ఆయన అధ్వర్యంలో జరిగిందని అన్నారు.

## ఐదు రాష్ట్రాల ఫలితాల తర్వాతే

# కాంగ్రెస్ ఫ్యూచర్ పై క్లారిటీ

తెలంగాణ వీణ, న్యూఢిల్లీ : దాదాపు 130 ఏళ్ల చరిత్ర ఉన్న కాంగ్రెస్ పార్టీ బీజేపీ వేవ్తో ఒక్కసారిగా నీరసపడిపోయింది. వరుసగా అన్ని చోట్లా అధికారం కోల్పోతూ వచ్చింది. ప్రస్తుతం కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాలు ఛత్తీస్గఢ్, రాజస్థాన్, కర్ణాటక మాత్రమే. మిగతా అన్ని చోట్లా ప్రత్యక్షంగానో, పరోక్షంగానో బీజేపీ హవానే కొనసాగుతోంది. వారసత్వ రాజకీయాలు అన్న మరక చెరుపుకునేందుకు ఎంత ప్రయత్నించినా అది సాధ్యపడడం లేదు. అందుకే అధ్యక్ష పదవిని మల్లికార్జున్ ఖర్గేకి అప్పగించి కొంత వరకూ తమపై ఉన్న ఆ మచ్చని తొలగించుకునేందుకు కాంగ్రెస్ ప్రయత్నించింది. అయినా సరే...ఖర్గే ఓ కీలుబొమ్మ అని ప్రచారం చేస్తున్నాయి మిగతా పార్టీలు. ఎక్కడ ఎన్నికలు జరిగినా ఎక్కడ పోటీ చేసినా చావోరేవో అని పోరాడాల్సిన పరిస్థితి వచ్చింది ఆ పార్టీకి. ఇంత కష్టకాలంలో కాంగ్రెస్ని ఆదుకుంది కర్ణాటక. సౌత్లో బీజేపీ ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ ఒకే ఒక రాష్ట్రాన్ని తమ ఖాతాలో వేసుకుంది. బీజేపీతో ప్రత్యక్ష యుద్ధం చేస్తున్న సమయంలో ఈ విజయం కాంగ్రెస్కి ఫుల్ కిక్ ఇచ్చింది. దాదాపు పట్టు కోల్పోతోందన్న సమయంలో కర్ణాటకను గెలుచుకోవడం సానుకూల సంకేతాలిచ్చింది. అధికారంలోకి వచ్చిన తరవాత పరిపాలన ఎలా ఉంది..? ఎంత వరకూ ప్రజలు సంతృప్తిగా ఉన్నారన్నది తరవాత సంగతి. ముందైతే ఆ అధికారం సాధించుకోవడమే కీలకం. ఈ విషయంలో కాంగ్రెస్ సక్సెస్ అయింది. ఇదే సక్సెస్ ఫార్ములాని ఇకపైనా కొనసాగించాలని చూస్తోంది. ఇక్కడ మరో విషయం ముఖ్యంగా చెప్పుకోవాలి. దాదాపు ఏడాదిగా కాంగ్రెస్ పార్టీ చాలా యాక్టివ్గా కనిపిస్తోంది. అందుకు కారణం రాహుల్ గాంధీ. అంతకు ముందు రాహుల్ ప్రత్యక్ష రాజకీయాలపై పెద్దగా ఆసక్తి చూపించలేదన్న విమర్శలొచ్చాయి. కానీ...ఉన్నట్టుండి ఆయన తెరపైకి వచ్చారు. సీనియర్లందరూ రాజీనామాలు చేస్తున్న సమయంలోనే పూర్తి బాధ్యతలు తీసుకున్నారు. అసలు ఆయన వల్లే సీనియర్లు బయటకు వెళ్లిపోయారన్న వాదనలూ వినిపించాయి. కానీ రాహుల్ మాత్రం అవేవీ పట్టించుకోకుండా తన పని తాను చేసుకుంటూ వెళ్లారు. భారత్ జోడో యాత్రతో పార్టీ గ్రాఫ్ కొంత వరకూ పెంచగలిగారు. ఆ ప్రభావం కర్ణాటక ఎన్నికల ఫలితాలపై చాలా స్పష్టంగా కనిపించిందన్నది నిపుణుల విశ్లేషణ. ఇప్పుడు 5 రాష్ట్రాల ఎన్నికలు ఆ పార్టీకి మరో పరీక్ష పెట్టాయి. ఛత్తీస్గఢ్, మధ్యప్రదేశ్, మిజోరం, తెలంగాణ, రాజస్థాన్లో ఎన్నికలు పూర్తయ్యాయి. ఈ 5 రాష్ట్రాల్లో ఛత్తీస్గఢ్, తెలంగాణలో కాంగ్రెస్కి కాస్త పాజిటివ్ వేవ్ కనిపిస్తోందని ఎగ్జిట్ పోల్స్ వెల్లడిరచాయి. రాజస్థాన్లో మాత్రం అధికారం కోల్పోయే అవకాశముందని అంచనా వేశాయి. మిజోరం సంగతి పక్కన పెడితే మిగతా నాలుగు రాష్ట్రాల్లో రాజస్థాన్, మధ్యప్రదేశ్లో కాంగ్రెస్ గ్రాఫ్ పడిపోతుందన్నది ఎగ్జిట్ పోల్స్ అంచనా. అఫ్కోర్స్..ఫలితాలు వస్తే తప్ప ఈ అంచనాలు నిజమా కాదా అన్నది తేలదు. కానీ ఇప్పటికి జస్ట్ అనలైజ్ చేసుకోడానికి మాత్రం ఈ ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు పనికొస్తాయి. 2024 లోక్సభ ఎన్నికల ముందు జరిగిన అసెంబ్లీ ఎన్నికలు కావడం వల్ల ఫోకస్ మరింత పెరిగింది. సింపుల్గా చెప్పాలంటే కాంగ్రెస్కి ఇవి సెమీ ఫైనల్స్ లాంటివి. ఈ ఎలక్షన్స్లో కాస్త గట్టిగా నిలబడితే కానీ లోక్సభ ఎన్నికలకు కొంత బూస్ట్ వస్తుంది. అన్ని ఫలితాలపైనా భారీ అంచనాలే పెట్టుకుంది కాంగ్రెస్ హైకమాండ్. కాకపోతే...మధ్యప్రదేశ్, రాజస్థాన్లో ఏ మేరకు రాణించగలుగుతుందన్నదే ఇక్క అత్యంత కీలకం. మధ్యప్రదేశ్లో కొంత వరకూ బీజేపీ ప్రభుత్వంపై వ్యతిరేకత ఉంది. అది కాంగ్రెస్కి ఏ మేరకు మేలు చేస్తుందన్నది చూడాలి. ఇక రాజస్థాన్లో కాంగ్రెస్ అంతర్గత కలహాలతో సతమతమైంది. ఈ కారణంగానే కొంత వరకూ నమ్మకం కోల్పోయిందన్నది పొలిటికల్ సర్కిల్లో వినిపిస్తున్న వాదన. 1998 నుంచి రాజస్థాన్ ఎలక్షన్ సినారియోని గమనిస్తే...కాంగ్రెస్ ఎప్పుడూ వరుసగా రెండోసారి అధికారంలోకి రాలేదు.ఈసారి గెలిస్తే మాత్రం అది సంచలనమే అవుతుంది. మధ్యప్రదేశ్లో షెడ్యూల్ తెగల జనాభా దాదాపు 21%గా ఉంది. అన్ని పార్టీల దృష్టి వీరిపైనే. అయితే...దేశంలో వెనకబడిన వర్గాలపై ఎక్కువగా దాడులు జరుగుతున్న రాష్ట్రంగా కొంత చెడ్డ పేరు తెచ్చుకుంది మధ్యప్రదేశ్. ఇది బీజేపీకి కొంత వరకూ నష్టం కలిగించే అవకాశముంది. ఇదే అంశాన్ని ప్రస్తావిస్తూ కాంగ్రెస్ గట్టిగానే ప్రచారం చేసింది. ప్రభుత్వ వ్యతిరేకతనే అస్త్రంగా మలుచుకుంది. కానీ ఈ అస్త్రం పని చేసిందా లేదా అన్నది తేలాలి. తెలంగాణలోనూ కాంగ్రెస్కి కొంత సానుకూలత ఉన్నట్టే కనిపిస్తోంది. కేంద్రంలోని బీజేపీ సర్కార్ని ఢీకొట్టేందుకు దాదాపు 24 విపక్ష పార్టీలు కలిసి ఇండియా కూటమి ఏర్పాటు చేశాయి. వీటిలో కాంగ్రెస్ కీలకంగా వ్యవహరిస్తోంది. బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ అన్ని పార్టీలనూ సమన్వయం చేసుకునే బాధ్యతలు తీసుకున్నారు. కాంగ్రెస్ ఈ కూటమిని లీడ్ చేస్తుందని పరోక్షంగా సంకేతాలిచ్చారు. ఒకవేళ 5 రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్కి సానుకూలంగా ఉంటే అప్పుడు ఈ కూటమి స్ట్రాటెజీ కూడా మారిపోయే అవకాశాలున్నాయి. కాంగ్రెస్ ముందుండి మిగతా పార్టీలను నడిపించొచ్చు. కాంగ్రెస్ గ్రాఫ్ పెరిగితే మిగతా పార్టీలూ విభేదాలు పక్కన పెట్టి పూర్తి స్థాయిలోఎన్డీయే పై పోరాడేందుకు సహకరించే అవకాశాలనూ కొట్టి పారేయలేం. ఫైనల్గా ఇది కాంగ్రెస్కే మేలు చేస్తుంది. లోక్సభ ఎన్నికలపైనా ఇది ప్రభావం చూపిస్తుంది. కాంగ్రెస్కి కావాల్సింది ఇదే. ఎదురే లేకుండా దూసుకుపోతున్న బీజేపీకి పగ్గాలు వేయాలని చూస్తోంది. ఒకవేళ లోక్సభ ఎన్నికల్లోనూ రాణించగలిగితే కేంద్రంలో బీజేపీకి ప్రత్యామ్నాయం తామే అని గట్టిగా ప్రచారం చేసుకోడానికీ అవకాశం వస్తుంది. ఆ అవకాశం ఈ సారే రావాలని ఆకాంక్షిస్తోంది కాంగ్రెస్ హైకమాండ్. ఇక 5 రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్కి వ్యతిరేకంగా వస్తే ఇండియా కూటమి పరిస్థితేంటన్న ఆసక్తికర చర్చ కూడా జరుగుతోంది. అదే పరిస్థితి వస్తే కాంగ్రెస్ పార్టీకి కూటమి బాధ్యతలు అప్పగించేందుకు మిగతా పార్టీలు అంగీకరిస్తాయా లేదా అన్నదీ అనుమానమే. అప్పుడు ఎన్డీయే మరింత బలపడుతుంది. ప్రజలకు బీజేపీ తప్ప మరో ఆప్షన్ లేదన్న సంకేతాలూ వెళ్తాయి. ఇది ఆ కూటమిలోని అన్ని పార్టీలకూ నష్టం కలిగించే ప్రమాదముంది. అందుకే...చివరి వరకూ ఈ కూటమి చీలకుండా ఉంటుందా అన్నదీ ఈ 5 రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు డిసైడ్ చేస్తాయన్నది కొందరి అనాలసిస్.





ప్రగతి భవన్ లో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుని ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, ఎన్నికల ఇంఛార్జ్ రావుల శ్రీధర్ రెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిశారు . బీఆర్ ఎస్ పార్టీ అధికారంలోకి రావటం ఖాయమని దీమా వ్యక్తం చేశారు. ( తెలంగాణవీణ, ఉప్పల్ )

## హెచ్ పీ పెట్రోల్ బంకులో కల్తీ పెట్రోల్



తెలంగాణ వీణ, సిద్దిపేట జిల్లా మార్కుక్ మండల్: సిద్దిపేట్ జిల్లా చేర్యాల డిసెంబర్ గుర్జ కుంట వాగు సమీపం లో ఉన్న హెచ్ పి. పెట్రోల్ బంక్ లో కల్తీ పెట్రోల్ వచ్చి ఓ కారు చెడిపోయిన సంఘటన చేర్యాల పట్టణంలో కలకలం రేపింది. బాధితుడు లింగం మరియు చిట్యాల గ్రామనికి చెందినా వంకాయల బాబు తెలిపిన వివరాల ప్రకారం.. గుర్జకుంట వాగు వద్ద ఉన్న సాయి కృప ఫిల్లింగ్ స్టేషన్ హెచ్ పీ పెట్రోల్ బంక్ లో పెట్రోల్ పోసుకున్న అనంతరం కారు స్టార్ట్ కాకపోవడంతో కారు యజమాని మిత్రులతో కలిసి ఆందోళనకు దిగారు. ఆ పెట్రోల్ బంకులో 500 రూపాయల తో కారులో పెట్రోల్ పోశాడు. కారు స్టార్ట్ కాక సతాయించడంతో పట్ట ణంలోని ఓ మెకానిక్ ను పిలిపించి ఆ కారును మెకానిక్ షెడ్డుకు తరలించి కల్తీ పెట్రోల్ ను తీయించి వేరే పెట్రోల్ బంకు నుంచి పెట్రోల్ తెప్పించుకుని చూడగా తేడా ఉన్నట్లు తేలడంతో దీంతో బాధితుడు తన మిత్రులతో కలిసి పెట్రోల్ పంపు వద్దకు చేరుకొని ఆందోళన నిర్వహించారు. సిబ్బంది తమకు సంబంధం లేదంటూ దాటవేశారు. కల్తీ పెట్రోల్ వల్ల తమ వాహనాలు చెడిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశాడు సంబంధిత అధికారులు తనిఖీలు నిర్వహించి వెంటనే బంక్ ను సీజ్ చేయాలని వారు డిమాండ్ చేశారు

## 49 కేంద్రాలలో ఓట్ల లెక్కింపు

**సీఈఓ**

తెలంగాణవీణ, హైదరాబాద్: తెలంగాణలో ఎన్నికలు ప్రశాంతం గా పూర్తి కావడంతో కౌంటింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు చేసిన ట్లు ఎన్నికల సంఘం రాష్ట్ర సీఈవో వికాస్‌రాజ్ చెప్పారు. తెలంగాణ వ్యాప్తంగా ఈనెల 3వ తేదీన జరిగే ఓట్ల లెక్కింపునకు 49 కేంద్రా లు సిద్ధం చేసినట్లుగా శుక్రవారం సాయంత్రం మీడి యా సమావేశంలో వివరించారు. రాష్ట్రంలో 1766 లెక్కిం పు టేబుళ్లు , 131 పోస్టల్ బ్యాలెట్ టేబుళ్లు ఏర్పాట్లు చేసిన ట్లు వివరించారు. లెక్కింపు కేంద్రాల వద్ద మూడంచెల భద్రతతో 40 కంపెనీల బలగాలు పహారా కాస్తున్నట్లు, స్ట్రాంగ్ రూంల వద్ద సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. ముందుగా ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు, తరువాత 8.30 గంటల నుంచి ఈవీఎంలలో నమోదైన ఓట్ల లెక్కింపు ప్రారంభమైతుందన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఎక్కువగా ఉంటే పోస్టల్ బ్యాలెట్, ఈవీఎం లెక్కింపు సమాంతరంగా కొనసా గుతుంది. ప్రతి టేబుల్‌కు మైక్రో అబ్జర్వర్, ఒక కౌంటింగ్ సూపర్ వైజర్, ఇద్దరు అసిస్టెంట్లు ఉంటారన్నారు. చిన్న నియోజకవర్గంలో ఉదయం 10.30 గంటల వరకు మొ దటి రౌండ్ ఫలితం వెలువ డుతుందన్నారు. తెలంగాణలో ఎక్కడ రీపోలింగ్ కు అవకాశం లేదని, పోలింగ్ పూర్తిగా ముగిసిన అనంతరం పరిశీలిస్తే 70.74 శాతం ఓటింగ్ నమోదైందని వెల్ల డించారు. హైదరాబాదులో అత్యల్పంగా 46.68 శాతం ఓటింగ్, మునుగోడులో అత్యధికంగా 91.05 శాతం పోలింగ్ నమోదైందని పేర్కొన్నారు. 2018 ఎన్నికల సమయంలో పోలింగ్ శాతం 73.37 శాతం నమోదైనట్లు చెప్పారు.ఈసారి గత ఎన్నికల కంటే పోలింగ్ 2.05 శాతం తక్కువగా నమోదైందని తెలిపారు. రాష్ట్రంలో పురు ష ఓటర్ల కంటే మహిళా ఓటర్లే ఎక్కువ ఉన్నారని ఈసారి ఓట్ ఫ్రమ్ హోమ్ విధానం సత్ఫలితాలను ఇచ్చిందని, పోస్టల్ బ్యాలెట్ ద్వారా 1.80 లక్షల మంది ఓటే శారని వెల్లడించారు.



# ఎన్నికల కౌంటింగ్ కి పటిష్ఠ ఏర్పాట్లు

**జిల్లా ఎన్నికల అధికారి గౌతమ్**

తెలంగాణవీణ, మేడ్చల్ ప్రతనిధి ; ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో నేడు పటిష్ఠ ఏర్పాట్లు చేపట్టామని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ గౌతమ్ తెలిపారు. శనివారం కీసరలోని బోగారం హోలీమేరి ఇంజనీరింగ్ కాలేజీలో ఐదు నియోజక వర్గాల స్ట్రాంగ్ రూమ్స్ తో పాటు కౌంటింగ్ హాల్స్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కౌంటింగ్ ఐదునియాజక వర్గాలకి 2439 పోలింగ్ కేంద్రాలు కలిపి మొత్తం రౌండ్స్105 కి, కౌంటింగ్, కి ,116, టేబుల్స్ కి ఏర్పాటు చేసి ప్రతి టేబుల్ కి మైక్రో అబ్జర్వర్లు, కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు అలాగే పార్టీ ఏజెంట్ల తో పాటు మంది రెవెన్యూ సిబ్బంది ఉంటారని తెలిపారు. కౌంటింగ్ రోజున నిఘా నీడలో పటిష్ఠ భద్రత కల్పిస్తున్నామన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ వంటి ప్రధాన పార్టీలతో పాటు జనసేన పార్టీ బరిలో నిలవగా, మేడ్చల్– మల్కాజిగిరి జిల్లాలో 28,17,069 మంది ఓటర్లు ఏ పార్టీ నుంచి ఎవరిని గెలిపించనున్నారనేది ఆసక్తికరంగా మారింది. జిల్లాలో ని ఐదు నియోజకవర్గాల నుంచి 129 మంది అభ్యర్థుల భవితవ్యం తేలనుంది. మేడ్చల్ లో 584 పోలింగ్ కేంద్రాలుండగా, 21 రౌండ్లలో ఫలితాలను వెల్లడించేలా 28 కౌంటింగ్ టేబుళ్లను ఏర్పాటు చేశారు. పోస్టల్ బ్యాలె ట్ కోసం 4 టేబుళ్లను ఏర్పాటు చేశారు. మల్కాజిగిరిలో 429 పోలింగ్ కేంద్రాలుండగా, 21 రౌండ్లలో ఫలితాలను వెల్లడించేలా 20 టేబుళ్లను ఏర్పాటు చేశారు. పోస్టల్ బ్యాలెట్ కోసం 2 టేబుళ్లను ఏర్పాటు చేశారు. కుత్బుల్లాపూర్ లో 590 పోలింగ్ కేంద్రాలుండగా, 21 రౌండ్లలో ఫలితాలను వెల్లడిస్తారు.ఇందుకోసం 28 కౌంటింగ్ టేబుళ్లు, 2 పోస్టల్ బ్యాలెట్ కోసం టేబుళ్లను ఏర్పాటు చేశారు. కూకట్ పల్లిలో 418 పోలింగ్ కేంద్రాలుండగా, 21 రౌండ్స్ లో ఫలితాలను వెల్లడించారు. ఇందుకోసం 20 టేబుళ్లు, పోస్టల్ బ్యాలెట్ కోసం ఒక టేబుల్ ను ఏర్పాటుచేశారు.ఉప్పల్ లో 418 పోలింగ్ కేంద్రాలుండగా, 21 రౌండ్లలో ఫలితాలను వెల్లడిస్తారు. ఇందుకోసం 20 టైబుళ్లు, 2 పోస్టల్ బ్యాలెట్ కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. ఈసారి



పోస్టల్ బ్యాలెట్లకు ప్రత్యేకంగా టేబుళ్లు ఏర్పాటు చేస్తున్నారు. ఈవీఎంల కౌంటింగ్ పూర్తయ్యేలోపు పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు పూర్తిచేయాలని నిర్ణయించారు. ఒకవేళ ఈవీఎంల ఓట్ల లెక్కింపు పూర్తయ్యేలోగా పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు పూర్తికాకుంటే, చివరి రౌండ్ ఈవీఎంల లెక్కింపును నిలిపేసి పోస్టల్ బ్యాలెట్లను లెక్కిస్తారు. ఆ తర్వాతే చివరి రౌండ్ ఈవీఎంల లెక్కింపు చేపట్టాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది. ఈసారి ఐదు నియోజకవర్గాలకుగాను దాదాపు 9889, పోస్టల్ బ్యాలెట్లు వినియోగిచుకొన్నారని ఎన్నికల అధికారి కలెక్టర్ గౌతమ్ తెలిపారు.

# చర్లపల్లి కేంద్ర కారాగారంలో ఖైదీలకు ఉచిత వైద్యశిబిరం






తెలంగాణవీణ; కాప్రా ; చర్లపల్లి కేంద్ర కారాగారంలోని ఖైదీలకు ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ చర్మవ్యాధి నిపుణులు, వెనిరియాలజిస్టులు, లెప్రోలజిస్టులు అధ్వర్యంలో ఖైదీలకు ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జైళ్ల శాఖ ఇన్స్పెక్టర్ జనరల్ మురళి బాబు పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. శిబిరంలో సుమారు 500 ఖైదీలకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో చర్లపల్లి సూపరింటెండెంట్ సంతోష్ కుమార్ రాయ్ చర్లపల్లి సూపరింటెండెంట్ కళాసాగర్ , డా.వి జయ్ జవహర్, డా.భుమేష్ కుమార్ డా. సుధా రాణి , శ్రీదేవిలతో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు. మెడికల్ ఆఫీసర్స్ అరవింద్, సందీప్ , జైలు డిప్యూటీ సూపరింటెండెంట్ కాళిదాస్ , శశికాంత్ , జైలర్లు గొట్టె రామకృష్ణ , పరశురామ్ , సత్తయ్య , డిప్యూటీ జైలర్స్ నెహ్రూ సామంత్ రెడ్డిలు పాల్గొన్నారు.

# గర్భవతిని కాపాడిన కీసర 108 సిబ్బంది

**అత్యవసర పరిస్థితుల్లో నెలలు నిండని గర్భిణికి పురుడు పోసిన కీసర 108 సిబ్బంది**



తెలంగాణవీణ, కీసర ; మెట్లు జారీ పడిన గర్భవతిని కీసర 108 సిబ్బంది కాపాడారు. దమ్మాయిగూడ లో నివాసం ఉంటున్న సయ్యిద్ జరీనా బేగం వయస్సు 23 సంవత్సరాలు, అనే 6 నెలల గర్భిణి ఇంట్లో మెట్లు దిగుతుండగా కాలు జారీ మెట్ల మీద పడి పోయింది, మెట్లకు కడుపు గట్టిగా తగలడంతో ఆమెకి తీవ్ర కడుపు నొప్పి వచ్చింది దీనితో అమే కుటుంబ సభ్యులు వెంటనే 108 కు సమాచారం అందిచ్చారు, సమాచారాన్ని అందుకున్న కీసర 108 సిబ్బంది ఈ.ఎమ్చి.టి చిత్రం రవి, పైలట్. ఆంజనేయులు వెంటనే హుటహుటీన సంఘటన స్థలానికి చేరుకొని, తీవ్ర కడుపు నొప్పి తో బాధ పడుతున్న గర్భిణి మహిళను అంబులెన్స్ వాహనంలోకి తీసుకోని ఆమెకి అత్వవసర వైద్య పరీక్షలు నిర్వహించి, కడుపులోని బిడ్డ కదలికలు సరిగా లేవు అని గమనిన్చిన ఈ. ఏం. టి. రవి వెంటనే 108 కాల్ సెంటర్ లో ఉన్న అత్యవసర వైద్యుడు డాక్టర్, దుర్గా ప్రసాద్ గారు కి గర్భిణీ మహిళ పరిస్థితిని ఫోన్ లో వివరించారు, అప్పుడు డాక్టరు గారు గర్బం లో ఉన్న బిడ్డకు ప్రాణ ప్రాయ పరిస్థితిని ఉంటుంది అని తెలిపారు, వారు చేసిన సూచనలను, సక్రమంగా అమలు చేస్తూ, అత్యవసర పరిస్థితుల్లో ఆమెకి అందించాల్సిన వైద్యాన్ని సమర్ధవంతంగా అందిస్తూ ఆమెనీ నగరంలో గాంధీ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో నాగారం సమీపంలోకి రాగానే నిప్పులు అధికం కావడంతో, నెలల నిండని గర్భిణీ ప్రసవం చెయ్యాల్సి వచ్చింది, ఆ సమయంలో ఎన్నో అత్వవసర పరిస్థితుల్లో ప్రసవాలు చేసిన అనుభవం ఉన్న కీసర 108 సిబ్బంది ఈ ఏమ్ టి చిత్రం రవి ఉండడం వలన ఆమెకీ మొదటి కాన్పు, నెలలు పూర్తీగా నిండని గర్భిణీగా ఉన్నా మెట్ల మీద పడి బిడ్డా కదలికలు సరిగా లేనప్పటికీ, అలాంటి అత్యవసర పరిస్థితుల్లో కూడా ఆమెకీ నార్మల్ డెలివరీ చేసి తల్లి, బిడ్డల్ని, ఇద్దరిని కూడా ప్రాణ ప్రాయా పరిస్థితిని నుండీ కాపాడీ, నెలల పూర్తీగా నిండని బిడ్డకు అంబులెన్స్ లో సీ.పీ.ఆర్ అప్పుడే పుట్టిన మగ బిడ్డ సరిగా ఏదగక పోవడంతో హార్ట్ బీట్ తక్కువగా ఉండి, శ్వాస తీసుకోవడం కూడ సరిగా లేనప్పటికీ, అది గమనించి ఆ శిశువు కి సీ.పీ.ఆర్, అనే ప్రక్రియ చేస్తూ అత్యవసర పరిస్థితుల్లో అంబు–బ్యాగ్ తొ ఆక్సీజన్, ను మరియు కృత్రిమ శ్వాసను అందిస్తూ హాస్పిటల్ కు చేరే వరకు పుట్టిన బిడ్డకి ప్రాణ– ప్రాయ పరిస్థితి నుండీ కాపాడి, గాంధీ ఆసుపత్రికి చేరుకొని అక్కడి నవజాత శిశువుల డాక్టర్ల కు బిడ్డ పరిస్థితిని వివరించి, జరిగిన అత్యవసర పరిస్తీతిని పూర్తీగా వివరించి డాక్టర్లు కు చెప్పడంతో, వారు ఈ. ఏమ్. టి చిత్రం రవి నీ అబినందించారు, అలాగే జరీనా బేగం కుటుంబ సభ్యులు, కీసర 108 సిబ్బందిని కృతజ్ఞతలు తెలిపారు.

## ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ కు ఏర్పాటు పూర్తి

**కలెక్టర్**

తెలంగాణవీణ,పెద్దపల్లి జిల్లా ;అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించే విధంగా సన్నద్ధం కావాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శనివారం మధ్యాహ్నం రామగిరిలోని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ నిర్వహణపై సంబంధిత కౌంటింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు. కౌంటింగ్ పరిశీలకులు రామగుండం రాజేష్ సింగ్ రానా, మంథని సి.పి.పటేల్, పెద్దపల్లి సీ.ఎన్ శ్రీధర్ లతో కలిసి పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ...రేపు ఉదయం 8 గంటలకు జేఎన్టీయు కళాశాల బ్లాక్ 2 నందు జిల్లాలోని పెద్దపల్లి, మంథని, రామగుండం అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభ మవుతుందనిఅన్నారు. ముందస్తుగా పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ఉంటుందన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం కౌంటింగ్ హాల్లో 14 కౌంటింగ్ టేబుల్, ఒక పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు టేబుల్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రతి టేబుల్ వద్ద కౌంటింగ్ సూపర్వైజర్, కౌంటింగ్ అసిస్టెంట్ ,మైక్రో అబ్జర్వర్ ఒక బృందంగా విధులు నిర్వహిస్తారని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3 రిజర్వ్ బృందాలు, 3 పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు బృందాలు అందుబాటులో ఉంటాయన్నారు. పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ప్రక్రియ సమయంలో ఫారం 13ఏ ఎట్టి పరిస్థితుల్లో బయటికి రావద్దని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ప్రక్రియ నిబంధనల ప్రకారం చివరి రౌండ్ లెక్కింపు ప్రారంభానికి ముందు పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు.



### తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని
## దర్శించుకున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

తెలంగాణ వీణా,దుండిగల్ ప్రభుత్వ విప్ మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు తిరుమల శ్రీవెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. స్వామి వారిని దర్శించుకున్న వారి లో బౌరంపేట్ పీఏసీఎస్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, తిరుపతి రెడ్డి,పోలీస్ గోవింద్ రెడ్డి,బాలకృష్ణా రెడ్డి,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## కుత్బుల్లాపూర్ లో ఎవరు గెలిచే అవకాశం

తెలంగాణ వీణా,కుత్బుల్లాపూర్ : మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో మొత్తం పోలైన ఓట్లు 3,99,752 శాతం 57.18% పురుషులు 2,06,973 మహిళలు 1,92,728 ఇతరులు 51.ఈ నియోజకవర్గంలో రెండుసార్లు గెలిచిన బిఆర్ఎస్ అభ్యర్థి సిట్టింగ్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ బీజేపీ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ మూడుసార్లు పోటీ చేసిన కాంగ్రెస్ అభ్యర్థి కోలన్ హనుమంత్ రెడ్డి బరిలో ఉన్నారు.కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఏర్పడినప్పటి నుండి మొదటిసారి అత్యధిక శాతం 57% పోలింగ్ అయింది.మూడు ప్రధాన పార్టీల అభ్యర్థులు వారి గెలుపుపై ధీమాగా ఉన్నారు కానీ మినీ ఇండియా గా పిలువబడే అన్ని రాష్ట్రాల ప్రజలు నివాసము ఉండే కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ప్రజలు ఎవరి వైపు మొగ్గు చూపుతారో ఈ రోజు తేలనుంది.





## ఎక్స్‌ట్రా ఎంటర్‌టైన్‌మెంట్‌తో 'ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్'



టాలెంటెడ్, ఛరిష్మేటిక్ హీరో నితిన్ కథానాయకుడిగా వక్కంతం దర్శకత్వంలో శ్రేష్ఠ్ మూవీస్, ఆదిత్య మూవీస్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్స్, రుచిర ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్స్‌పై సుధాకర్ రెడ్డి, నికితా రెడ్డి నిర్మిస్తోన్న ఔట్ అండ్ ఔట్ ఎంటర్‌టైనర్ 'ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్'. డిసెంబర్ 8న రిలీజ్ అవుతున్న ఈ సి?నిమా నుంచి శనివారం చిత్ర యూనిట్ 'ఓలే ఓలే పాపాయి..' అనే పాటను రిలీజ్ చేసింది. హేరిస్ జైరాజ్ సంగీత సారథ్యంలో ఈ పాటను రామ్ మిర్యాల, ప్రియా హేమెస్ పాడారు. కాసర్ల శ్యామ్ పాటను రాశారు. ఈ సందర్భంగా జరిగిన ప్రెస్ మీట్‌లో చిత్ర నిర్మాత ఎమ్.సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ''ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్' సినిమాను స్టార్ట్ చేసి ఏడాదిన్నర అవుతుంది. నితిన్, డైరెక్టర్ వక్కంతం వంశీ ఎంతో కష్టపడ్డారు. టైటిల్‌కి తగ్గట్టు, ప్రేక్షకుల అంచనాలను ధీటుగా సినిమా ఎక్స్‌ట్రార్డినరీగా ఉంటుంది. ఈ సినిమా కోసం పని చేసిన నటీనటులు, సాంకేతిక నిపుణలకు థాంక్స్'' అన్నారు. దర్శకుడు వక్కంతం వంశీ మాట్లాడుతూ '''ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్' సినిమా టీజర్, పాటలు, ఇప్పుడు ట్రైలర్‌కు అమేజింగ్ రెస్పాన్స్ వచ్చింది. ట్రైలర్ చూసి ప్రేక్షకులు చాలా ఎంజాయ చేశారు. ట్రైలర్‌లానే సినిమా ఉంటుందా? అని అందరూ అడుగుతున్నారు. ట్రైలర్‌కు పదింతలుగా 'ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్' ఉంటుంది. మంచి బిర్యానీ తినిపిస్తా. ఈ సందర్భంగా నితిన్‌కి స్పెషల్ థాంక్స్ చెప్పాలి. నాతో అడుగడుగునా అండగా నిలబడుతూ నడిచారు. తన సపోర్ట్ లేకపోతే ఈ సినిమాను ఇలా తీసేవాడిని కాను. అలాగే నిర్మాత సుధాకర్ రెడ్డిగారికి థాంక్స్. డిసెంబర్ 8న అందరూ థియేటర్స్‌లో కలుద్దాం. సెలబ్రేట్ చేసుకుందాం'' అన్నారు. హీరో నితిన్ మాట్లాడుతూ ''ట్రైలర్ జనాల్లోకి ఎంత బాగా వెళ్లిందనేది వస్తున్న రెస్పాన్స్ చూస్తుంటే తెలుస్తుంది. 'ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్' మూవీ ఎక్స్‌ట్రా ఎంటర్‌టైన్‌మెంట్‌తో ఎక్స్‌ట్రార్డినరీగా ఉండబోతుంది. డిసెంబర్ 8న మూవీ రిలీజ్ అవుతుంది. నా కెరీర్‌లో నేను చేసిన సినిమాల్లో ఇది బెస్ట్ క్యారెక్టర్ అవుతుంది. ఈ క్యారెక్టర్ చేసేటప్పుడు ప్రతిరోజూ ఎంజాయ్ చేశాను. కచ్చితంగా సినిమాను చూసి ఎంజాయ్ చేస్తారని ప్రామిస్ చేస్తున్నాను. డిసెంబర్ 8 నాతో పాటు నా టీమ్‌కి, ప్రేక్షకులకు గుర్తుండి పోతుంది'' అన్నారు.

## 'ది అన్‌టోల్డ్ స్టోరీ' సిల్క్ స్మితగా చంద్రిక రవి

80, 90వ దశకాల్లో గ్లామరస్ తారగా వెలుగొందారు సిల్క్ స్మిత. గ్లామరస్ పాత్రలు, పాటల్లో మెరిసిన ఆమె పీక్ పీరియడ్‌లో బిగ్గెస్ట్ క్రౌడ్`పుల్లర్ గా అలరించారు. సిల్క్ స్మిత అసలు పేరు వడ్లపాటి విజయలక్ష్మి. ఆమె జయంతి పురస్కరించుకొని సిల్క్ స్మిత బయోపిక్‌ను అనౌన్స్ చేశారు దర్శకుడు జయరామ్. ఇటీవల 'వీరసింహారెడ్డి' సినిమాలోని స్పెషల్ సాంగ్‌లో అలరించిన చంద్రిక రవి సిల్క్ స్మిత క్యారెక్టర్ చేస్తున్నారు. ఎస్‌టిఆర్ఐ సినిమాస్ పై ఎస్ బి విజయ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా వి. మహాస్త్రీ అమృతరాజ్ సమర్పిస్తారు.ఈ ప్రత్యేక సందర్భంలో ఈ ప్రాజెక్ట్‌ను ప్రకటించడమే కాకుండా, మేకర్స్ చంద్రిక రవి పాత్రను సిల్క్ స్మితగా పరిచయం చేశారు. ఈ ఫస్ట్ లుక్ పోస్టర్ లో అచ్చు సిల్క్ స్మితలానే కనిపించారు చంద్రిక రవి. చీర ధరించి, నుదిటిపై బిందీ, సొగసైన కళ్ళతో గోళ్లు కొరుకుతూ ప్రజెంట్ చేసిన లుక్ లో సిల్క్ స్మితలా ప్రేక్షకులని మురిపించారు చంద్రిక రవి. ఆమె కుటుంబ సభ్యుల ఆశీర్వాదంతో, మేకర్స్ సిల్క్ స్మిత 'ది అన్‌టోల్డ్ స్టోరీ'ని ప్రపంచానికి చెప్పనున్నారు. సినిమా రెగ్యులర్ షూట్ త్వరలో ప్రారంభమవుతుంది. ఈ చిత్రాన్ని 2024లో తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు. ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలు త్వరలో తెలియజేస్తారు మేకర్స్.



# హాయ్ నాన్న' తప్పకుండా అందరినీ అలరిస్తుంది: డైరెక్టర్ శౌర్యువ్

నేచురల్ స్టార్ నాని హోల్సమ్ ఫీల్ గుడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'హాయ్ నాన్న'. వైర ఎంటర్టైన్మెంట్స్ మొదటి ప్రొడక్షన్ వెంచర్ గా రూపొందిన ఈ చిత్రంతో శౌర్యువ్ దర్శకునిగా పరిచయం అవుతున్నారు. ఇందులో మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, బేబీ కియారా ఖన్నా కీలక పాత్రలో కనిపిస్తోంది. ఈ చిత్రాన్ని మోహన్ చెరుకూరి (అపఓ), డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల భారీ ఎత్తున నిర్మించారు. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్, పాటలు ట్రెమండస్ రెస్పాన్స్ తో సినిమాపై భారీ అంచనాలని పెంచాయి. ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న 'హాయ్ నాన్న' డిసెంబర్ 7న తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో దర్శకుడు శౌర్యువ్ విలేకరుల సమావేశంలో చిత్ర విశేషాలని పంచుకున్నారు.




మీ నేపథ్యం గురించి చెప్పండి ? హాయ్ నాన్న జర్నీ ఎలా మొదలైయింది ?

మాది వైజాగ్. నాన్న గారు రియల్ ఎస్టేట్ చేస్తుంటారు. అమ్మ గృహిణి. తమ్ముడు, చెల్లి వున్నారు. నాకు ఎలాంటి సినిమా నేపథ్యం లేదు. ఇంట్లో వాళ్ళు మెడిసిన్ చేయమని చెప్పారు. అయితే సినిమాలపై ఇష్టంతో పరిశ్రమలోకి రావడం జరిగింది. కన్నడ, తెలుగు సినిమా జాగ్వార్, అర్జున్ రెడ్డి రీమేక్ ఆదిత్యవర్మ చిత్రాలకు సహాయ దర్శకుడిగా పని చేశాను. నాలుగేళ్ల క్రితం కథ రాసుకున్నాను.వైర ఎంటర్టైన్మెంట్స్ ప్రొడ్యూసర్స్ కి చెప్పినపుడు వారికి నచ్చింది. నాని గారికి పరిచయం చేశారు. నాని గారికి చెప్పినపుడు ఆయనకు చాలా నచ్చింది. వెంటనే చేస్తానని చెప్పారు. ఆరునెలల పాటు ప్రీప్రొడక్షన్ వర్క్ జరిగింది. తర్వాత షూటింగ్ మొదలుపెట్టాం.

**నాని గారు కథ ఒప్పుకున్న తర్వాత కథలో మార్పులు ఏమైనా చేశారా ?**

నాని గారికి కథ చెప్పిన తర్వాత ఆయన ఎలాంటి మార్పులు చెప్పలేదు. నేను మాత్రం కొన్ని మార్పులు చేసుకున్నాను. ప్రతి సీన్ విషయంలో చాలా కేర్ తీసుకున్నాను.

**నాని గారు కథ ఓకే చేశారంటే కథలో చాలా బలం వుండాలి. మీ కథలో బలం ఏమిటని భావిస్తున్నారు ?**

నా ప్రధాన బలం ఎమోషన్. తండ్రి కూతురు మధ్య అనుబంధం, అలానే మృణాల్ పాత్రలో వున్న బాండిరగ్, అలాగే ఈ కథ అంతా దేనిపై ఆధారపడి వెళుతుందనేది కోర్ స్ట్రెంత్. ఆ ఎమోషన్ కారణంగా నాని గారు ఈ కథని ఒప్పుకున్నారని భావిస్తున్నాను.

**ట్రైలర్ చూస్తుంటే హాయ్ నాన్నలో సంతోషం సినిమా ఛాయలు కనిపించాయి.. ఏదైనా స్ఫూర్తి ఉందా ?**

లేదండీ. సంతోషం కంటే ముందు కుచ్ కుచ్ హోతా హై వుంది. సింగిల్ ఫాదర్ మళ్ళీ ప్రేమలో పడ్డాడని అనగానే ఈ సినిమాలన్నీ గుర్తుకు వచ్చేస్తాయి. అయితే హాయ్ నాన్న మాత్రం కంప్లీట్ డిఫరెంట్ గా వుంటుంది. ఇది ఫిక్షనల్ స్టోరీ. అయితే పూర్తిగా ఫిక్షన్ అని కూడా చెప్పలేం. జీవితంలో, సమాజంలో పరిశీలించిన అంశాలు ఇందులో వుంటాయి.

మీ తొలి సినిమాకి ప్రేమకథ రాసుకోవడానికి కారణం ?

నిజంగా చెప్పాలంటే డైరెక్షన్ తొందరగా వస్తుందని. యాక్షన్ కథలు కూడా రాశాను. అయితే తొలి చిత్ర దర్శకుడికి ప్రేమకథ అయితే నమ్ముతారు. హాయ్ నాన్న మాములు ప్రేమకథ కన్నా ఎమోషన్స్ హై పిచ్ లో ఉండే కథ. అయితే అందరికీ ప్రేమకథలే వర్క్ అవుట్ అవుతాయని చెప్పలేం. శ్రీకాంత్ ఓదెల 'దసరా'ని కంప్లీట్ కమర్షియల్ సినిమాగా అద్భుతంగా చేశాడు.

**టీజర్ లో కథని దాచారు.. కానీ ట్రైలర్ దాదాపు గా ఓపెన్ చేయడానికి కారణం ?**

ప్రేక్షకుడు ఏం చూడబోతున్నాడో, ఎలాంటి ఎమోషన్స్ ఉంటాయో ట్రైలర్ చెప్పాలి. ఇక్కడ దాచుకోవడానికి ఏమీ వుండదు. ప్రేక్షకుడు ఏం చూడబోతున్నాడనేది ట్రైలర్ తోనే ప్రిపేర్ చేయాలి.

**హాయ్ నాన్న అనుకున్న దానికంటే ముందు విడుదలౌతుంది కదా.. మీ వరకూ ఎంత ప్రిపేర్ గా వున్నారు?**

మీరు నాకు ఇంకో రెండు నెలలు ఇచ్చినా ప్రిపేర్ గా వుండను.(నవ్వుతూ) పెర్ఫెక్షన్ కి బెటర్‌మెంట్ కి అంతం లేదు. మొదట 21 అనుకున్నాం. అది ఇప్పుడు 7కి వచ్చేసరికి ఇంకా డబుల్ ఎనర్జీతో వర్క్ చేస్తున్నాం. అయితే రిలీజ్ డేట్ బట్టి ముందు మాకు ఒక ప్లాన్ వుంటుంది. ఆ ప్లాన్ అంతా రిలీజ్ డేట్ కి తగ్గట్టు ప్రీపోన్ అవుతుంది.

హాయ్ నాన్నతో అందరూ ప్రేమలో పడిపోతారు లేదంటే పేరు మార్చుకుంటా అని మృణాల్ అన్నారు..మీరు ఏం అంటారు.

**మృణాల్ చాలా స్వీట్. సినిమాపై నమ్మకంతో ఆ మాట చెప్పారు.**

ఇప్పుడంతా వైలెన్స్, గన్స్, యాక్షన్ ఇలాంటి నేపథ్యంలో ఎక్కువగా సినిమాలు వస్తున్నాయి కదా.. ఇలాంటి నేపథ్యంలో 'హాయ్ నాన్న' తీసుకురావడం ఎలా అనిపిస్తుంది?

'హాయ్ నాన్న' లాంటి క్లీన్ ఎంటర్ టైనర్ చేయడానికి కారణం ఇదే. మనం చెప్పాల్సిన బలమైన ఎమోషన్ ఇదే. ఇందులో డబుల్ మీనింగ్ డైలాగులు లేవు, హింసలేదు. ఇది చాలా క్లీన్ ఎమోషనల్ ఫ్యామిలీ మూవీ. న్యూక్లియర్ ఫ్యామిలీ స్టోరీ. ఎమోషనల్ గా మొద్దుబారుతున్న ఈ సమయంలో హాయ్ నాన్న లాంటి సినిమాలు రావాలి.

సింగిల్ పేరెంట్ ఫాదర్ పట్ల మీ అండర్ స్టాండిరగ్ ఏమిటి ?

మామూలుగా అయితే సగం భాధ్యత మదర్ తీసుకుంటుంది. సింగిల్ పేరెంట్ ఫాదర్ అయితే పిల్లల విషయంలో పూర్తి బాధ్యత ఆయన మీదే వుంటుంది. పిల్లల చుట్టూ వారి జీవితాన్ని డిజైన్ చేసుకోవాలి. ఇందులో నాని గారి పాత్ర కూడా అలానే వుంటుంది. తను ఎక్కడ వున్నా ఎలా వున్న సమయానికి కూతురు దగ్గర వుండాలి. అలా తన జీవితం కూతురు చుట్టూ డిజైన్ చేయబడి వుంటుంది.

**సంగీత దర్శకుడు హేషమ్ అబ్దుల్ వాహబ్ చాయిస్ ఎవరిది ?**

హేషమ్ ని నాని గారు సజెస్ట్ చేశారు. కథ చెప్పినపుడు చాలా ఎక్సయిట్ అయ్యారు. ఈ చిత్రానికి పాటలతో పాటు చాలా అద్భుతమైన నేపథ్య సంగీతం ఇచ్చారు. ఒకొక్క పాత్ర, ఎమోషన్ కి తగ్గట్టు మ్యూజిక్ చేశారు. సంగీతంతో ఆయన ఒకే కథ చెప్పుకుంటూ వచ్చారు. ఈ సినిమాతో తర్వాత ఆయన మరో మెట్టు ఎదుగుతారు. అలాగే షాను జాన్ వర్గీస్ కూడా లెన్సింగ్ నుంచి ఆయన కథ చెప్పుకుంటూ వచ్చారు. సినిమా చివరికి వెళ్లేసరికి విరాజ్ అనే పాత్ర మీకు తెలియకుండానే చాలా డిఫరెంట్ కనిపిస్తోంది. ఓడియమ్మ పాట విక్రమ్ గారి అబ్బాయితో పాడిరచాలానే ఆలోచన ఎవరిది ?ధ్రువ్ నా ఫ్రెండ్. తన సంగీతం తెలుసు. పాటలు చక్కగా పాడుతాడు, మంచి గిటార్ ప్లేయర్. ఈ పాటని ధ్రువ్ తో పాడిస్తే బావుంటుందనిపించింది. ఈ ఆలోచన ధ్రువ్ కి కూడా చాలా నచ్చి స్వయంగా పాడారు. మృణాల్ ఠాకూర్ ఛాయిస్ ఎవరిది ? సీతారాం తో వచ్చిన ఫేం తర్వా ఆమెను తీసుకోవడం జరిగిందా ?మృణాల్ ఠాకూర్ ఛాయిస్ నాదే. పాత్ర రాసినప్పుడే ఆమెను అనుకున్నాను. మృణాల్ నటించిన తుపాన్ సినిమా చూశాను. అందులో ఆమె నటన చాలా నచ్చింది. హాయ్ నాన్న లో హీరోయిన్ పాత్రలో చాలా లేయర్స్ వుంటాయి. ఇందులో ఏడ్చే సన్నివేశాలు చాలా వున్నాయి. అలా ఏడిస్తే కూడా ఎవరు అందంగా కనిపిస్తారని అలోచిస్తున్నప్పుడు నాకు మృణాల్ ఠాకూర్ కనిపించింది.

నాని గారు ఏమైనా సలహాలు సూచనలు ఇచ్చారా ?

నాని గారి ఇన్ పుట్స్ చాలా వున్నాయి. ఆయన చాలా విలువైన సజెషన్స్ ఇచ్చారు. ఓపెన్ గా మాట్లాడుకునే సినిమాకి ఏది మంచిదో చూసుకొని అన్ని జాగ్రత్తలు తీసుకొని చేశాం.

పాన్ ఇండియా అంటే ఎక్కువ యాక్షన్ సినిమాలే వుంటాయి. ఒక ఎమోషనల్ లవ్ స్టోరీని పాన్ ఇండియా స్థాయిలో చేయాలని అనిపించడానికి కారణం?

కథ అనేది యూనివర్సల్. అందరూ కథ వింటే బావుంటుందనిపిస్తుంది. పక్క భాషల వారు కూడా మన కథ వినాలనే ఉద్దేశంతో చేశాం. అన్నీ భాషల ప్రేక్షకులకు నచ్చే సినిమా ఇది.

బేబీ కియారా గురించి ?

తను సూపర్ ట్యాలెంటెడ్. చిన్నపిల్లలతో నటింపజేయడం కొంచెం కష్టమైనపనే. ఐతే తను నాకు సర్ప్రైజ్ ఇచ్చింది. సీన్ గురించి చెప్పి డైలాగు పేపర్ ఇవ్వగానే ఎలాంటి తడబాటు లేకుండా ఎమోషన్ ని అర్థం చేసుకొని నటించేది. ఇప్పటికీ నిద్రలో లేపి అడిగిన తన డైలాగులన్నీ అనర్గళంగా చెప్పేస్తుంది. తనతోయాక్ట్ చేయించడానికి నేను పెద్దగా కష్టపడలేదు.

శ్రుతి హాసన్ గారి స్క్రీన్ స్పేస్ ఎలా వుంటుంది ? సర్ ప్రైజ్ పాత్రలు ఉంటాయా ?

ఇందులో శ్రుతి హాసన్ గారికి పాత్రకు ఉండాల్సిన ప్రాధాన్యత వుంది. ఇప్పటివరకైతే ఆ పాత్ర గురించి ఇంత మాత్రమే చెప్పాలి. ఒకటిరెండు సర్ప్రైజ్ పాత్రలు వుంటాయి.

హాయ్ నాన్న షూటింగ్ ఎక్కడెక్కడ జరిగింది ? ఎన్ని రోజులు జరిగింది ?

హైదరాబాద్, గోవా, ముంబై, కునూర్ లో షూటింగ్ చేశాం. 97 రోజులు షూట్ చేశాం.

నిర్మాతల సపోర్ట్ ఎలా వుంది ? వైర ఎంటర్టైన్మెంట్స్ తో జర్నీ గురించి ?

నిర్మాతలు చాలా గొప్పగా సపోర్ట్ చేశారు. మోహన్ గారు , విజయేందర్ గారు లాంటి నిర్మాతలు దొరకడం చాలా ఆనందంగా వుంది. వైర ఎంటర్టైన్మెంట్స్ తో జర్నీ చాలా మెమరబుల్. విజయేందర్ రెడ్డి గారు నాకో బ్రదర్ లాంటి వారు.వైర ఎంటర్టైన్మెంట్స్ మై హోం.

హాయ్ నాన్న మీకు సవాల్ గా అనిపించిన విషయం ఏమిటి ? మెమరబుల్ మూమెంట్స్ గురించి ?

'హాయ్ నాన్న'లాంటి కథ చేయడమే ఒక సవాల్. చాలా సున్నితమైన కథ. దానిని మాటలతో, సన్నివేశాలతో ఎమోషన్స్ తో నిలబెట్టాలి. థియేట్రికల్ ఎక్స్ పీరియన్స్ ఇవ్వాలి. ఇలాంటి కథను రాయడం ఒక సవాల్. ఇక చాలా మెమరబుల్ మూమెంట్స్ వున్నాయి. నాని గారు, మృణాల్, బేబీ కియరా తో ప్రతి సన్నివేశానికి ముందు ప్రిపేర్ అయ్యే విధానం చాలా మెమరబుల్ అనిపించింది.

దర్శకుడు కావడానికి మీకు స్ఫూర్తి ఎవరు ?

రాజమౌళి గారు. ఆయన సినిమాలు చూస్తూ చాలా స్ఫూర్తి పొందాను. ప్రతి ఔత్సాహిక దర్శకుడికి ఆయన రోల్ మోడల్.

భవిష్యత్ ఎలాంటి కథలు చేయాలనుకుంటున్నారు? మీ బలం ఏమిటి ?

కొన్ని కథలు వున్నాయి. ఈ సినిమా విడుదలైన తర్వాత కొంత సమయం తీసుకొని ఆలోచిస్తాను. నా బలం ఎమోషన్. కమర్షియల్ సినిమాల్లో కూడా ఎమోషనే కీలకం.

## 'పిండం' చిత్రం ప్రేక్షకులను ఖచ్చితంగా అలరిస్తుంది

# నిర్మాత యశ్వంత్ దగ్గుమాటి

ప్రముఖ హీరో శ్రీరామ్, ఖుషీ రవి జంటగా నటించిన చిత్రం 'పిండం'. 'ది స్కేరియస్ట్ ఫిల్మ్' అనేది ఉప శీర్షిక. ఈ సినిమాతో సాయికిరణ్ దైదా దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. కళాహి మీడియా బ్యానర్‌పై యశ్వంత్ దగ్గుమాటి ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ సినిమా డిసెంబర్ 15వ తేదీన ప్రపంచవ్యాప్తంగా భారీగా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో చిత్ర బృందం ప్రచార కార్యక్రమాలలో వేగం పెంచింది. శనివారం నాడు నిర్మాత యశ్వంత్ దగ్గుమాటి విలేఖర్లతో ముచ్చటించి చిత్ర విశేషాలను పంచుకున్నారు.

**పిండం ప్రయాణం ఎలా మొదలైంది?**

నా పేరు యశ్వంత్. నాకు యూఎస్ లో ఐటీ కంపెనీలు ఉన్నాయి. ఎప్పటినుంచో సినిమా చేయాలని ఉంది. ఓ మంచి కథతో సినిమా చేద్దామని ఇండియాకి వచ్చాము. మొదట వేరే కథ చేద్దామనుకున్నాం. అయితే దర్శకుడికి అనుకోకుండా ఈ కథ ఆలోచన వచ్చింది. వారం రోజుల్లోనే కథ పూర్తి చేసి, పిండం అనే టైటిల్ చెప్పారు. మీ అందరి లాగానే మేము కూడా మొదట టైటిల్ విని ఆశ్చర్యపోయాము. అయితే ఒక జీవి జన్మించాలంటే పిండం నుంచే రావాలి. మరణం తర్వాత పిండమే పెడతారు. జననంలోనూ, మరణంలోనూ ఉంటుంది కాబట్టి పిండం టైటిల్ పెట్టడంలో తప్పేముంది? సినిమా చూసిన తర్వాత ప్రేక్షకులకి కూడా మనం ఈ టైటిల్ ఎందుకు పెట్టామో అర్థమవుతుందని దర్శకుడు చెప్పారు. కథ ఓకే అనుకున్నాక పనులన్నీ చకచకా జరిగిపోయాయి. జూన్ లో షూటింగ్ ప్రారంభమైంది. సెప్టెంబర్ కి షూటింగ్ పూర్తి చేసి, పోస్ట్ ప్రొడక్షన్ పనులు మొదలుపెట్టాము.

**దర్శకుడితో పరిచయం ఎలా జరిగింది?**

దర్శకుడు నాకు మంచి స్నేహితుడు. వ్యాపారాల్లో కూడా భాగస్వామిగా ఉన్నాడు. అతను మంచి బిజినెస్ మేన్, అలాగే మంచి దర్శకుడు కూడా. 2014`15 సమయంలో నాకు పరిచయమయ్యాడు. అప్పటి నుంచే కథలు రాసుకునేవాడు. ఎప్పటికైనా దర్శకుడు అవ్వాలని చెప్పేవాడు. ఏళ్ళు గడుస్తున్నా అదే పట్టుదలతో ఉన్నాడు. మొదట సిద్ధు జొన్నలగడ్డతో ఓ క్రైమ్ కామెడీ సినిమాని డల్లాస్ లో చేయాలని సన్నాహాలు చేశాము. కానీ అదే సమయంలో కోవిడ్ రావడంతో వాయిదా పడిరది. ఆ తర్వాత అందరూ ఇతర ప్రాజెక్ట్ లతో బిజీ అయ్యారు. అప్పుడు వేరే సినిమా చేద్దాం అనుకున్నప్పుడు, అతికొద్ది సమయంలోనే దర్శకుడు ఈ పిండం కథని రాశాడు. ఇది చాలా అద్భుతమైన కథ. ఇది ప్రస్తుతం, 1990 లలో, 1930 లలో ఇలా మూడు కాలాలలో జరిగే కథ. ఇది మా మొదటి సినిమా అయినప్పటికీ ఇండియాలోనూ, ఓవర్సీస్ లోనూ భారీగానే విడుదల చేస్తున్నాం.

**ఈ ప్రాజెక్ట్ లోకి శ్రీరామ్ ఎలా వచ్చారు?**

మా కాస్టింగ్ డైరెక్టర్ కొన్ని ఆప్షన్లు ఇచ్చారు. దర్శకుడికి శ్రీరామ్ గారి పేరు వినగానే ఆయనే కరెక్ట్ అనిపించింది. దర్శకుడికి ఒక విజన్ ఉంటుంది కదా, ఆ పాత్రకి శ్రీరామ్ గారు సరిగ్గా సరిపోతారని ఎంపిక చేశారు. శ్రీరామ్ గారు కూడా తెలుగులో కథానాయకుడిగా చేసి చాలా కాలమైంది. మా దర్శకుడు హాలీవుడ్ నటీనటులతో స్మోక్ అనే ఒక షార్ట్ ఫిల్మ్ చేశారు. అది చూసి, ఒక 10`15 నిమిషాల కథ విని శ్రీరామ్ గారు వెంటనే సినిమా చేయడానికి అంగీకరించారు.

సినిమా ఎలా ఉండబోతుంది?

మిగతా హారర్ చిత్రాలతో పోలిస్తే, ఇది భిన్నంగా ఉంటుంది. ఈ తరహాలో సినిమా రావడం ఇదే మొదటిసారి. ఈ సినిమాకి పిండం టైటిలే సరైనది. దాని చుట్టూనే కథ తిరుగుతుంది. సహజంగా ఉంటుంది చిత్రం. ప్రేక్షకులకు ఈ సినిమా ఖచ్చితంగా నచ్చుతుంది. మేము కేవలం ఒక్క సినిమా తీయడానికి పరిశ్రమకు రాలేదు. దీని తర్వాత వరుసగా మరిన్ని విభిన్న చిత్రాలు చేస్తాం.

**కొత్త నిర్మాతగా ఏమైనా ఇబ్బందులు ఎదుర్కొన్నారా?**

100 కోట్లు కాదు 1000 కోట్లు ఉన్నా సినిమా చేయడం అంత తేలిక కాదు. వందల మందితో కలిసి పని చేయాల్సి ఉంటుంది. అన్నీ కలిసి రావాలి. అప్పుడే వాటంతట అవి పనులు జరుగుతుంటాయి. లేదంటే ఎన్ని కోట్ల డబ్బులున్నా ఇబ్బందులు పడాల్సి వస్తుంది. అలాగే షూటింగ్ సమయంలో సినీ కార్మికులను చూసి బాధ కలిగింది. తెల్లవారుజామున వచ్చి రాత్రి వరకు గొడ్డు చాకిరి చేస్తే వారికి తక్కువ డబ్బులే వస్తాయి. అయినప్పటికీ సినిమా మీద ఇష్టంతో వారి పని చేస్తుంటారు. నేను వారి జీవితాలను మార్చలేకపోవచ్చు, కానీ నాతో కలిసి పని చేసిన ప్రతి ఒక్కరినీ నా వాళ్ళగానే భావిస్తాను.

**సినిమా అనుకున్న బడ్జెట్ లోనే అయిందా? బిజినెస్ బాగా జరిగిందా?**

మేము అనుకున్న బడ్జెట్ కంటే తక్కువలోనే సినిమాని పూర్తి చేయగలిగాము. బిజినెస్ పట్ల సంతృప్తిగా ఉన్నాము. ట్రైలర్ చూసిన తర్వాత పలువురు డిస్ట్రిబ్యూటర్లు వాళ్లంతట వాళ్ళే మమ్మల్ని సంప్రదించారు. మంచి ధరకే సినిమా పంపిణీ హక్కులను అమ్మడం జరిగింది. ఓటీటీ కి కూడా మంచి ఆఫర్లు వచ్చాయి.

షూటింగ్ సమయంలో ఏవో అనుకోని ఘటనలు జరిగాయట?

ఒకరు ఫిట్స్ వచ్చి పడిపోయారు. ఒకరికి కాలు విరిగింది. ఒకసారి సెట్ లోకి పాము వచ్చింది. ఇంకోసారి ఈశ్వరి గారి తలకి గాయమైంది. అలాగే ఒకసారి ఆదివారం అమావాస్య అని తెలియకుండా అర్ధరాత్రి షూటింగ్ ప్లాన్ చేశాం. చైల్డ్ ఆర్టిస్ట్ వాళ్ళ మదర్ వచ్చి అమావాస్య అర్ధరాత్రి అని భయపడుతుంటే, దగ్గరలోని గుడి నుంచి కుంకుమ తెప్పించి అందరికీ బొట్లు పెట్టించాము.

**సినిమా అవుట్ పుట్ చూసుకున్నాక ఏమనిపించింది?**

సినిమా మేము అనుకున్న దానికంటే చాలా బాగా వచ్చింది. దర్శకుడు మాకు చెప్పిన దానికంటే తక్కువ రోజుల్లోనే పూర్తి చేసి, మంచి అవుట్ పుట్ ఇచ్చారు.

**నటీనటుల గురించి?**

సినిమాలో ఉన్నది తక్కువ పాత్రలే అయినప్పటికీ అందరూ అద్భుతంగా నటించారు. అందరూ సింగిల్ టేక్ ఆర్టిస్ట్ లే. ముఖ్యంగా ఇద్దరు చిన్న పిల్లలు అద్భుతంగా నటించారు. అవసరాల శ్రీనివాస్ గారు కూడా ఒక ముఖ్య పాత్ర చేశారు. మా దర్శకుడు చేసిన స్మోక్ షార్ట్ ఫిల్మ్ చూసి, ఆయన వెంటనే ఈ సినిమా చేయడానికి అంగీకరించారు.

**సాంకేతికంగా సినిమా ఎలా ఉండబోతుంది?**

హారర్ సినిమాలకు సంగీతం కీలకం. నేపథ్యం సంగీతం అద్భుతంగా ఉంటుంది. విజువల్స్ కూడా అద్భుతంగా ఉంటాయి.

## ఆకట్టుకుంటోన్న 'రత్నం' టైటిల్, ఫస్ట్ షాట్ టీజర్!



మాస్ హీరో విశాల్ కొత్త సినిమా రత్నం. స్టోన్ బెంచ్ ఫిల్మ్స్, జీ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ మూవీకి హరి దర్శకత్వం వహించారు. కళ్యాణ్ సుబ్రహ్మణ్యం, అలంకార్ ప్యాండన్ సహ నిర్మాతలుగా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో విశాల్ సరసన ప్రియా భవానీ శంకర్ హీరోయిన్‌గా నటించారు. ఈ చిత్రానికి దేవీ శ్రీ ప్రసాద్ సంగీతాన్ని అందించారు. తాజాగా ఈ చిత్రం టైటిల్‌తో పాటుగా, ఫస్ట్ షాట్ టీజర్‌ను విడుదల చేశారు. ఈ ఫస్ట్ షాట్ టీజర్ ప్యూర్ గూస్ బంప్స్ స్టఫ్‌లా అనిపించింది. ఆ బ్యాక్ డ్రాప్, ఆ సెటప్, దేవీ శ్రీ ప్రసాద్ ఇచ్చిన ఆర్‌ఆర్, కత్తితో తల నరికేయడం, విశాల్ మాస్ అవతారం ఇలా అన్నీ కలిసి ఈ ఫస్ట్ షాట్ టీజర్‌ను అద్భుతం అనేలా చేశాయి. 'కన్నీరే నెత్తురు చిందగా.. క్రోదమే రుధిరం చిమ్మగా.. ఆగ్రహమే అరుణ ధారగా.. రణరంగమే రక్తపు ఏరుగా' అంటూ బ్యాక్ గ్రౌండ్‌లో వచ్చే మాటలు రోమాలు నిక్కబొడుచుకునేలా చేస్తాయి.తలని నరికిన రక్తంతో టైటిల్ పేరు రావడం, ఆ రక్తమే రత్నం అనే టైటిల్‌గా మారడం మాస్ ఆడియెన్స్‌ను ఆకట్టుకునేలా ఉంది. ఈ సినిమాకు వివేక్ పాటలు రాశారు. ఎం సుకుమార్ కెమెరామెన్‌గా పని చేశారు. ఈ చిత్రానికి టీ ఎస్ జయ్ ఎడిటర్. ఆర్ట్ డైరెక్టర్ పీ వీ బాలాజీ. కనల్ కన్నన్, పీటర్ హెయిన్, దిలిప్ సుబ్రయాన్, విక్కీ స్టంట్ మాస్టర్లుగా పని చేశారు.






## ఈ ఇటలీ మహిళా ఫుట్ బాలర్
# ఫేవరెట్ క్రికెటర్ కోహ్లీ అంట!

**కోహ్లీ ఫ్యాన్ లిస్టులో విదేశీ ఫుట్ బాల్ క్రీడాకారిణి**
**కోహ్లీ గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్ అంటూ పోస్టు పెట్టిన అగాటా సెంటాస్సో**
**భారత్ లోని ఫ్రెండ్స్ ద్వారా క్రికెట్ పై ఆసక్తి ఏర్పడిందని వెల్లడి**

టీమిండియా డైనమిక్ బ్యాటర్ విరాట్ కోహ్లీ పేరు ప్రతిష్ఠలు ఖండాంతరాలు దాటుతున్నాయి. తాజాగా, ఇటలీ ఫుట్ బాల్ క్రీడాకారిణి అగాటా ఇసబెల్లా సెంటాస్సో తన అభిమాన క్రికెటర్ ఎవరంటే విరాట్ కోహ్లీ పేరే చెప్పింది. ఓ నెటిజన్ సోషల్ మీడియాలో మీ ఫేవరెట్ ఇండియన్ క్రికెటర్ ఎవరు అని సెంటాస్సోను ప్రశ్నించగా... ఆమె కోహ్లీ ఫొటోను పోస్టు చేసి GOAT-గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్ అనే అర్థం వచ్చేలా మేక ఎమోజీని అటాచ్ చేసింది.

సెంటాస్సో... ఇటలీలోని సిరీ-బి ఫుట్ బాల్ లీగ్ లో ఆడుతుంటుంది. తనకు క్రికెట్ అంటే ఎలా ఆసక్తి ఏర్పడిందో కూడా వివరించింది. భారత్ లో తనకు ఫ్రెండ్స్ ఉన్నారని, వారి ద్వారా క్రికెట్ పై ఇష్టం కలిగిందని వెల్లడించింది. గత ఏడాది కాలంగా క్రికెట్ ను ఫాలో అవుతున్నానని సెంటాస్సో తెలిపింది.



## చీలమండ గాయంతో బాధపడుతున్న షమీ..
# సౌతాఫ్రికాతో తొలి టెస్టుకు దూరం!



**గాయం మైదానంలో అయింది కాకపో వచ్చంటున్న బీసీసీఐ వర్గాలు**
**కన్సల్టేషన్ కోసం ముంబైలో వాలిపోయిన షమీ**
**అనంతరం పునరావాసం కోసం బెంగళూరుకు**

చీలమండ గాయంతో బాధపడుతున్న టీమిండియా స్టార్ బ్యాటర్ మహ్మద్ షమీ ముంబైలో చికిత్స తీసుకోవాలని భావిస్తున్నట్టు తెలుస్తోంది. స్పోర్ట్స్ ఆర్థోపెడిక్‌ను సంప్రదించేందుకు 33 ఏళ్ల షమీ ప్రస్తుతం ముంబైలోనే ఉన్నాడు. ఈ గాయం అతడికి మైదానంలో అయి ఉండకపోవచ్చని, వైద్యులను కలిసేందుకు అతడు ముంబై వచ్చాడని, ఆ తర్వాత పునరావాసం కోసం బెంగళూరులోని జాతీయ క్రికెట్ అకాడమీ (ఎన్‌సీఏ)కి వెళ్తాడని బీసీసీఐ వర్గాలు తెలిపాయి.సౌతాఫ్రికాతో ఈ నెల 26 నుంచి ప్రారంభం కానున్న టెస్టు సిరీస్ కోసం షమీని సెలక్టర్లు ఎంపిక చేశారు. అయితే, బాక్సింగ్ డే టెస్టుకు అతడు అందుబాటులో ఉండే అవకాశం తక్కువేనని తెలుస్తోంది. ఇటీవల జరిగిన ప్రపంచకప్‌లో షమీ అత్యుత్తమ ప్రతిభ కనబర్చాడు. కేవలం 7 మ్యాచుల్లోనే 10.70 సగటుతో ఏకంగా 24 వికెట్లు పడగొట్టి పలు రికార్డులు కొల్లగొట్టాడు.

## మైసూర్ స్టేడియంలో తనయుడి ఆట...
# భార్యతో కలిసి వీక్షించిన ద్రావిడ్

**కూచ్ బెహార్ ట్రోఫీలో కర్ణాటక వర్సెస్ ఉత్తరాఖండ్**
**కర్ణాటక జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్న ద్రావిడ్ తనయుడు సమిత్**
**తనయుడి ఆటను ఆస్వాదించిన ద్రావిడ్ దంపతులు**

భారత క్రికెట్ దిగ్గజం రాహుల్ ద్రావిడ్ తనయుడు సమిత్ కూడా తండ్రి బాటలోనే జూనియర్ క్రికెట్ నుంచే పరుగుల మోత మోగిస్తున్నాడు. సమిత్ ప్రస్తుతం జాతీయ స్థాయి కూచ్ బెహార్ టోర్నమెంట్ లో కర్ణాటక రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. మైసూరులో నిన్న కర్ణాటక, ఉత్తరాఖండ్ జట్ల మధ్య కూచ్ బెహార్ టోర్నీలో భాగంగా మ్యాచ్ జరిగింది. ఈ నేపథ్యంలో తనయుడి ఆట చూసేందుకు ద్రావిడ్, తన భార్య విజితా పెందార్కర్ తో కలిసి మైసూరు స్టేడియంకు వెళ్లాడు. ఎంతో నిరాడంబరంగా స్టేడియానికి వచ్చిన ద్రావిడ్ దంపతులు సమిత్ ఆటను ఆస్వాదించారు. కాగా, ద్రావిడ్ చిన్న కుమారుడు అన్వయ్ కూడా క్రికెటరే. ప్రస్తుతం అన్వయ్ కర్ణాటక రాష్ట్ర అండర్-14 కెప్టెన్ గా వ్యవహరిస్తున్నాడు.



# విరాట్ కోహ్లీ ఆల్‌టైమ్

**విరాట్ కోహ్లీ ఆల్‌టైమ్ రికార్డును బద్దలు కొట్టేందుకు అడుగు దూరంలో రుతురాజ్ గైక్వాడ్**

టీ20 ఫార్మాట్‌లో ఒకే సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా గెలిచే ఛాన్స్
231 పరుగులతో అగ్రస్థానంలో ఉన్న విరాట్ కోహ్లీ
ఆస్ట్రేలియాపై చివరి టీ20 మ్యాచ్‌లో మరో 19 పరుగులు చేస్తే గైక్వాడ్ వశం కానున్న రికార్డు
టీమిండియా యువ బ్యాట్స్‌మెన్ రుతురాజ్ గైక్వాడ్ స్వదేశంలో ఆస్ట్రేలియాపై జరుగుతున్న 5 మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో చెలరేగి ఆడుతున్నాడు. ఈ సిరీస్‌లో ఇప్పటి వరకు 4 మ్యాచ్‌లు ఆడిన గైక్వాడ్ 50కిపైగా సగటుతో 213 పరుగులు బాదాడు. దీంతో కింగ్ విరాట్ కోహ్లీ ఆల్‌టైమ్ రికార్డును బద్దలు కొట్టేందుకు గైక్వాడ్ అడుగు దూరంలో నిలిచాడు. టీ20 ఫార్మాట్‌లో ఒక ద్వైపాక్షిక సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన భారత ఆటగాళ్ల జాబితాలో 231 పరుగులతో కోహ్లీ అగ్రస్థానంలో ఉన్నాడు. ఈ రికార్డును గైక్వాడ్ ప్రస్తుత సిరీస్‌లో బ్రేక్ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే 4 మ్యాచ్‌ల్లో 213 పరుగులు చేసిన గైక్వాడ్ ఆస్ట్రేలియాపై చివరి మ్యాచ్‌లో మరో 19 పరుగులు చేస్తే కోహ్లీ ఆల్‌టైమ్ రికార్డు బ్రేక్ అవుతుంది.

## 'దూత' (అమెజాన్ ప్రైమ్)
# వెబ్ సిరీస్ రివ్యూ!

**విక్రమ్ కుమార్ రూపొందించిన 'దూత'**
**బలమైన కథాకథనాలు**
**ఉత్కంఠను రేకెత్తించే సన్నివేశాలు**
**ట్విస్టులతో నెక్స్ట్ లెవెల్ కి వెళ్లిన సిరీస్**
**చైతూ కెరియర్ లోనే ఇది బెస్ట్ సిరీస్**



ఈ మధ్య కాలంలో సౌత్ నుంచి .. నార్త్ నుంచి కూడా ఓటీటీ ఫ్లాట్ ఫామ్ పైకి చాలా క్రైమ్ థ్రిల్లర్లు వచ్చాయి. అయితే సూపర్ నేచురల్ క్రైమ్ థ్రిల్లర్ జోనర్లో వచ్చిన సిరీస్ లు చాలా అరుదనే చెప్పాలి. అలాంటి జోనర్లో విక్రమ్ కుమార్ చేసిన ప్రయత్నంగా 'దూత' రూపొందింది. నాగచైతన్య ప్రధానమైన పాత్రను పోషించిన ఈ సిరీస్, నిన్నటి నుంచే 'అమెజాన్ ప్రైమ్'లో స్ట్రీమింగ్ అవుతోంది. ఫస్టు సీజన్ లో భాగంగా, 8 ఎపిసోడ్స్ గా వచ్చిన ఈ సిరీస్ ఎలా ఉందనేది ఇప్పుడు చూద్దాం.

ఈ కథ 'వైజాగ్' నేపథ్యంలో మొదలవుతుంది .. అక్కడ సాగర్ (నాగచైతన్య) ఒక దినపత్రికకి చీఫ్ ఎడిటర్ గా పనిచేస్తూ ఉంటాడు. భార్య ప్రియా (ప్రియా భవాని శంకర్) కూతురు అంజలి .. తల్లితండ్రులు (రోహిణి - అనిశ్ కురువిల్ల) ఇది అతని కుటుంబం. ఆయన జీవితం చాలా విలాసవంతంగా సాగిపోతూ ఉంటుంది. ఒక రాత్రి వేళ ఫ్యామిలీతో కలిసి ఆయన ప్రయాణం చేస్తుండగా కారు ట్రబుల్ ఇస్తుంది.

అక్కడున్న ఒక 'ధాబా' లోకి వెళ్లిన ఆయనకి, ఒక డైలీ పేపర్ పిక్ కనిపిస్తుంది. అది పాతకాలం నాటి ముద్రణతో ఉంటుంది. మరి కాసేపట్లో కారు ప్రమాదం కారణంగా తాను చనిపోనున్నట్టు అందులో వార్త ఉండటం చూసి షాక్ అవుతాడు. ధాబాలోనే ఉండిపోయి ఆయన చూస్తుండగానే, ఆ వార్తలో రాసిన సమయానికి ఆయన కారును ఓ లారీ ఢీ కొంటుంది. తనకి వ్యతిరేకంగా వెళుతున్న జర్నలిస్ట్ 'ఛార్లెస్' ఇలా చేయించి ఉంటాడని సాగర్ భావిస్తాడు. అతనిని నిలదీయడానికి ఇంటికి వెళతాడు. అతని ఇల్లంతా న్యూస్ పేపర్ పిక్స్ తో నిండిపోయి ఉంటుంది.

'ఇక నుంచి అది నిన్ను వెంటాడుతుంది .. నిన్ను .. నీ వాళ్లందరినీ చంపేస్తుంది' అంటూ చార్లెస్ షూట్ చేసుకుని చనిపోతాడు. అతని చేతిలో ఉన్న న్యూస్ పేపర్ పిక్ ను సాగర్ చూస్తాడు. మరి కాసేపట్లో చార్లెస్ చనిపోతాడనే వార్త ఆ పేపర్ పిక్ లో ఉంటుంది. 'అది అంటే ఎవరూ? .. తనని ఎందుకు చంపుతారు? అనే ఆలోచన చేస్తూనే సాగర్ ఇంటికి చేరుకుంటాడు. ఛార్లెస్ మర్డర్ ను ఛేదించే బాధ్యత డీసీపీ క్రాంతి (పార్వతి తిరువోతు)కి అప్పగించబడుతుంది. దాంతో ఆమె రంగంలోకి దిగుతుంది.

తన కారును ఢీ కొట్టిన డ్రైవర్ 'కోటి'ని కాస్త గట్టిగా విచారణ చేయమని ఎస్.ఐ. అజయ్ ఘోష్ (రవీంద్ర విజయ్) తో సాగర్ చెబుతాడు. అయితే అజయ్ ఘోష్ ట్రీట్మెంట్ తట్టుకోలేక అతను చనిపోతాడు. రహస్యంగా ఆ శవాన్ని పూడ్చవలసిన పని కూడా సాగర్ పైనే పడుతుంది. ఛార్లెస్ కేసును ఇన్వెస్టిగేషన్ చేస్తూ వచ్చిన క్రాంతికి, అతను చనిపోయిన సమయంలో సాగర్ స్పాట్ లోనే ఉన్నాడనే విషయం తెలుస్తుంది. ఛార్లెస్ సూసైడ్ చేసుకున్న తుపాకి లారీ డ్రైవర్ కోటి ద్వారా అతనికి చేరిందనీ, ఎస్.ఐ.అజయ్ ఘోష్ తీసుకెళ్లిన తరువాత కోటి కనిపించకుండా పోయాడనే విషయం ఆధారాలతో సహా కనిపెడుతుంది.

ఈ నేపథ్యంలోనే కిరణ్ రెడ్డి అనే యూ ట్యూబర్ ను సాగర్ కలుసుకుంటాడు. ఆత్మలు .. దెయ్యాలు అనే విషయాలపై ఆమె పరిధోన చేస్తూ, వాటిపై వీడియోలు చేస్తూ ఉంటుంది. గతంలో రవి అనే ఒక జర్నలిస్ట్ తనని కలిశాడనీ, ఒక ఆత్మ కారణంగా అతని కుటుంబ సభ్యులందరూ చనిపోయారని చెప్పాడని అంటుంది. ఆ ఆత్మ కేవలం అవినీతి పరులైన జర్నలిస్టులనే టార్గెట్ చేస్తోందనే విషయం అతని పరిశోధనలో తేలిందని చెబుతుంది. అందుకు సంబంధించిన ఫైల్ ను తనకి ఇచ్చాడంటూ, దానిని సాగర్ కి అందజేస్తుంది.

ఆ ఫైల్ ను సాగర్ పరిశీలిస్తాడు .. 1963 నుంచి న్యూస్ పేపర్ పిక్స్ లో ఉన్న ప్రకారం జర్నలిస్టులు ఆత్మహత్యలు చేసుకుంటూ వస్తున్నారనే విషయం ఆయనకి అర్థమవుతుంది. అప్పట్లో ఆ న్యూస్ పేపర్ ఏ ప్రింటింగ్ ప్రెస్ నుంచి వచ్చిందనేది అతికష్టంపై తెలుసుకుని ఆ అడ్రెస్ కి వెళతాడు. అక్కడ అతనికి 'దూత పబ్లికేషన్స్' కనిపిస్తుంది. ఆ తరువాత సాగర్ కి ఎలాంటి అనుభవం ఎదురవుతుంది? అప్పుడు అతను ఏం చేస్తాడు? 1963కి ముందు ఏం జరుగుతుంది? స్వార్థపరులైన జర్నలిస్టులను వెంటాడుతున్న ఆ ఆత్మ ఎవరిది? అనేది మిగతా కథ.

విక్రమ్ కుమార్ టీమ్ తయారు చేసుకున్న కథ ఇది. మొదటి ఎపిసోడ్ నుంచి చివరి ఎపిసోడ్ వరకూ అనూహ్యమైన .. ఆసక్తికరమైన మలుపులు తిరుగుతూ వెళుతుంది. ఎక్కడా కూడా క్లారిటీ మిస్సవ్వదు. ఎపిసోడ్ .. ఎపిసోడ్ కి కథ చిక్కబడుతూ ఉంటుంది. ఏ క్షణంలో ఏం జరుగుతుందో అన్నట్టుగా ఆడియన్స్ సైలెంట్ గా ఫాలో అవుతూ ఉంటారు. 1963కి ముందు వచ్చే ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్ కూడా ఈ కథకి మరింత బలాన్ని ఇచ్చింది.

ఈ కథ మొత్తాన్ని వర్షంలో నడిపించడం వలన ఆడియన్స్ కి మరింత ఇంట్రెస్టింగ్ గా అనిపిస్తుంది. జర్నలిస్టుల ఆత్మహత్యలకు కారణం కనుక్కునే ప్రయత్నాల్లో సాగర్ ముందుకు వెళుతుంటే, అతనే కారణమని భావిస్తూ జరిగే పోలీస్ ఇన్వెస్టిగేషన్ అడుగడునా ఆసక్తికరంగా నడుస్తుంది. చివరి ఎపిసోడ్ లో రివీల్ చేస్తూ వెళ్లే ఒక్కో ట్విస్ట్ సిరీస్ ను నెక్స్ట్ లెవెల్ కి తీసుకుని వెళుతుంది. చాలా పాత్రలు ఉన్నప్పటికీ ప్రతి పాత్ర గుర్తుండిపోతుంది .. ఎందుకంటే ప్రతి పాత్రకి ఓ ప్రయోజనం ఉంది.

నటన పరంగా చూసుకుంటే చైతూ .. పశుపతి .. పార్వతి తిరువోతు ముందువరుసలో కనిపిస్తారు. అక్కడక్కడా తెరపై రక్తం ఎక్కువగా కనిపిస్తుంది. నెలలు నిండకముందే పుట్టిన మృత శిశువును క్లోజప్ షాట్ లో చూపించారు. అవి కాస్త ఇబ్బందికరంగా అనిపిస్తాయి అంతే. కథా కథనాలు ఈ సిరీస్ కి ప్రధానమైన బలం అనే చెప్పాలి. ఇషాన్ చాబ్రా బ్యాక్ గ్రౌండ్ స్కోర్ .. మికొలాజ్ ఫొటోగ్రఫీ .. నవీన్ నూలి ఎడిటింగ్ ఈ సిరీస్ కి మరింత పదును తీసుకొచ్చాయి. ఇటీవల కాలంలో పెర్ఫెక్ట్ కంటెంట్ తో మొదటి నుంచి చివరివరకూ ఉత్కంఠను రేకెత్తించిన చాలా తక్కువ సిరీస్ లలో ఇది ఒకటిగా చెప్పుకోవచ్చు.

## ఆహా' ఫ్లాట్ ఫామ్ పైకి
# 'మా ఊరి పొలిమేర 2'

**నవంబర్ 3న విడుదలైన 'మా ఊరి పొలిమేర 2'**
**సక్సెస్ టాక్ తెచ్చుకున్న సినిమా ఇది**
**ప్రధానమైన పాత్రలలో సత్యం రాజేశ్ - కామాక్షి భాస్కర్ల**
**ఈ నెల 8వ తేదీ నుంచి 'ఆహా'లో స్ట్రీమింగ్**

దెయ్యాలు .. ఆత్మలు వంటి నేపథ్యంలో వచ్చే హారర్ థ్రిల్లర్ సినిమాలను ఆడియన్స్ భయపడుతూనే చూస్తారు. ఈ తరహా కంటెంట్ ఉన్న సినిమాలను యూత్ ఎక్కువగా ఇష్టపడుతుంది. ఇక చేతబడుల నేపథ్యంలో వచ్చే సినిమాలను మాత్రం పెద్దగా పట్టించుకోరు. ఎందుకంటే అందుకోసం జరిగే తతంగాన్ని చూడటానికి చాలామంది ఇష్టపడరు. అలాంటి ఒక కంటెంట్ తో ఆ మధ్య వచ్చిన 'మా ఊరి పొలిమేర' సినిమా సక్సెస్ అయింది.

ఆ సినిమాకి సీక్వెల్ గా రూపొందిన 'మా ఊరిపొలిమేర 2' నవంబర్ 3వ తేదీన విడుదలైంది. ఫస్టు పార్టు ఓటీటీలో రిలీజ్ కాగా, సెకండు పార్టు థియేటర్స్ కి రావడం విశేషం. గౌరీకృష్ణ నిర్మించిన ఈ సినిమాకి అనిల్ విశ్వనాథ్ దర్శకత్వం వహించాడు. 'సత్యం' రాజేశ్ .. కామాక్షి భాస్కర్ల .. బాలాదిత్య ప్రధానమైన పాత్రలను పోషించారు. ఆ సినిమా ఈ నెల 8వ తేదీ నుంచి 'ఆహా'లో స్ట్రీమింగ్ కానుంది. అందుకు సంబంధించిన పోస్టర్ ను కొంత సేపటి క్రితం రిలీజ్ చేశారు. సాధారణంగా కొన్ని గ్రామాల్లో క్షుద్ర శక్తులు .. క్షుద్ర పూజలు .. నిధిని గురించిన ప్రచారాలు .. బలి అంటూ జరిగే హడావిడి .. ఎవరిపై అయితే అనుమానం వచ్చిందో, వాళ్లు ఊరొదిలి పారిపోవడం గురించిన వార్తలు పేపర్లో కనిపిస్తూ ఉంటాయి. అలాంటి సంఘటనలలో నుంచి పుట్టుకొచ్చిన కథనే ఇది. ఓటీటీ వైపు నుంచి ఈ సినిమా ఎలాంటి రెస్పాన్స్ ను తెచ్చుకుంటుందో చూడాలి.





## కాలుష్య నియంత్రణ దినోత్సవం సందర్బంగా మొక్కలు నాటిన ఫేవర్ హాస్పిటల్ అర్ఎంఓ



తెలంగాణ వీణ, హైదరాబాద్ : జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవం '' ను పురస్కరించుకొని ఫేవర్ హాస్పిటల్ ప్రాంగణంలో ఆసుపత్రి అర్ఎంఓ జయలక్ష్మి , సామాజిక కార్యకర్త జ్యోతిరెడ్డి తదితరులతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమం లో ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ అండ్ డెవలప్మెంట్ కౌన్సిల్ ''జాతీయ అధ్యక్షులు రంగయ్య శాసం. పలువురు పర్యావరణ వాదులు పాలొన్నారు.

## రంగారెడ్డి అకాల మరణం బాధాకరం



రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్

తెలంగాణ వీణ, సూర్యాపేట : రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ సభ్యులు యాస రంగారెడ్డి అకాల మరణం బాధాకరమని సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్ అన్నారు. శనివారం కాసరబాద్ కు చెందిన యాస రంగారెడ్డి గుండెపోటుతో మృతి చెందడంతో ఆయన పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ లో రంగారెడ్డి కీలకపాత్ర పోషించారని గుర్తు చేశారు. కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అండగా ఉంటుందని తెలిపారు. ఇటీవలే రంగారెడ్డి కుమారుడు కూడా మరణించడంతో కుటుంబం శోకసంద్రంలో వుండగానే రంగారెడ్డి కూడా మరణించడం అత్యంత బాధాకరమన్నారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ గౌరవ సలహాదారులు దేవత్ కిషన్ నాయక్, జిల్లా కోశాధికారి పాల సైదులు, ఖమ్మంపాటి అంజయ్య గౌడ్ ,అఖిల్ అహ్మద్, కమలాకర్ తదితరులున్నారు.

### బంగారం మాయం...

## బీఎం ఆత్మహత్య

తెలంగాణ వీణ, శ్రీకాకుళం : బ్యాంకులో బంగారం మాయమైంది. ఖాతాదారులు తాము తీసుకున్న రుణం తీర్చేసినా వాళ్లకు బంగారం అందలేదు. దీంతో వారు కొద్ది రోజులుగా ఆందోళన చేస్తుండగా, ఆరా తీసిన అధికారులు 7 కిలోల బంగారం మాయమైనట్లు గుర్తించారు. ఈ క్రమంలోనే గోల్డ్ కస్టోడియన్ విధుల్లో ఉన్న మహిళా ఉద్యోగిని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ ఘటన శ్రీకాకుళం జిల్లాలో సంచలనం సృష్టించింది.శ్రీకాకుళం జిల్లా గార ఎస్బీఐలో బంగారం గల్లంతు వ్యవహారం కలకలం రేపింది. ఖాతాదారులు తనఖా పెట్టిన 7 కిలోల బంగారం ఆభరణాలు గల్లంతయ్యాయి. సదరు ఖాతాదారులు రుణాలు తీర్చినా వారికి బంగారం ఇవ్వలేదు. దీంతో వారు ఆందోళనకు దిగారు. దాదాపు రూ.4 కోట్ల విలువైన బంగారం మాయమైనట్లు అధికారులు గుర్తించారు. ఇది ఇంటి దొంగల పనే అనే అనుమానంతో పోలీసులకు ఫిర్యాదు చేయగా, విచారణకు ముందే బ్యాంకులో పని చేస్తున్న మహిళా ఉద్యోగిని ఆత్మహత్యకు పాల్పడ్డారు. అప్పులు తీర్చిన ఖాతాదారులు నగలు ఇవ్వకపోవడంతో నవంబర్ 27న బ్యాంకు ముందు ఆందోళనకు దిగారు. ఈ నేపథ్యంలో శ్రీకాకుళం రీజనల్ మేనేజర్, ఆడిట్ కారణంగానే జాప్యం జరుగుతోందని, వదంతులు నమ్మొద్దని వారికి సద్దిచెప్పారు. డిసెంబర్ 8 వరకూ ఓపిక పట్టాలని, ఈ లోపే బంగారం అప్పగిస్తామని హామీ ఇచ్చారు. అయితే, బ్యాంకులో ఆడిట్ జరుగుతున్న సమయంలోనే గోల్డ్ లోన్స్ బాధ్యతలు చూసే డిప్యూటీ మేనేజర్ స్వప్నప్రియ నవంబర్ 29న ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ క్రమంలో బంగారం పక్కదారి పట్టడంతోనే ఉద్యోగిని ఆత్మహత్యకు పాల్పడ్డారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. బంగారం మాయం వ్యవహారంలో ఉద్యోగుల ప్రమేయం కూడా ఉండొచ్చనే ప్రచారం జరుగుతోంది.ఈ క్రమంలో మరోసారి ఖాతాదారులు బ్యాంకు ముందు ఆందోళనకు దిగారు. అయితే, బ్యాంకులో నగలు మాయమైనట్లు అంతర్గత విచారణలో గుర్తించినా అధికారులు బయటకు పొక్కకుండా జాగ్రత్తపడ్డారు. బంగారం గల్లంతు వ్యవహారంలో స్వప్నప్రియను బాధ్యురాలిని చేస్తూ, నవంబర్ 20 నుంచి సెలవుపై పంపారు. అనంతరం రెండుసార్లు విచారణకు పిలిపించారు. డిసెంబర్ 8న ఖాతాదారులకు కచ్చితంగా బంగారం అప్పగిస్తామని అధికారులు స్పష్టం చేశారు. అయితే, ఈ లోపే మహిళా ఉద్యోగిని ఆత్మహత్యకు పాల్పడడంతో గురువారం పోలీసులను ఆశ్రయించారు. బంగారం మాయం కావడంలో ఉద్యోగుల పాత్రపై అనుమానం ఉందంటూ ఎస్బీఐ రీజినల్ మేనేజర్ రాజు, బ్రాంచి మేనేజర్ సీహెచ్.రాధాకృష్ణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. 7 కేజీల బంగారం ఆభరణాలు (విలువ రూ.4.07 కోట్లు) మాయమైనట్లు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### కౌంటింగ్ నిర్వహణ

# ప్రశాంతంగా నిర్వహించాలి

**కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్**
**నిబంధనల ప్రకారం కౌంటింగ్ నిర్వహణకు అధికారులు సన్నద్ధం కావాలి**
**ప్రతి కంట్రోల్ యూనిట్ నందు మొత్తం ఓట్ల వివరాలు ఫారం 17 సితో సరి చూసుకోవాలి**
**పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు తో కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభం**

తెలంగాణ వీణ, మంథని : అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించే విధంగా సన్నద్ధం కావాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శనివారం రామగిరిలోని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ నిర్వహణ పై సంబంధిత కౌంటింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ కౌంటింగ్ పరిశీలకులు రామగుండం రాజేష్ సింగ్ రానా, మంథని సి.పి. పటేల్, పెద్దపల్లి సీ.ఎన్ శ్రీధర లతో కలిసి పాల్గొన్నారు. కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ డిసెంబర్ 3న ఉదయం 8 గంటలకు జేఎన్టీయు కళాశాల బ్లాక్ 2 నందు జిల్లాలోని పెద్దపల్లి, మంథని, రామగుండం అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభ మవుతుందని, ముందస్తుగా పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ఉంటుందని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం కౌంటింగ్ హాల్లో 14 కౌంటింగ్ టేబుల్, ఒక పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు టేబుల్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రతి టేబుల్ వద్ద కౌంటింగ్ సూపర్వైజర్, కౌంటింగ్ అసిస్టెంట్ ,మైక్రో అబ్జర్వర్ ఒక బృందంగా విధులు నిర్వహిస్తారని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3 రిజర్వ్ బృందాలు, 3 పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు బృందాలు అందుబాటులో ఉంటాయని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ప్రక్రియ సమయంలో ఫారం 13ఏ ఎట్టి పరిస్థితుల్లో బయటికి రావద్దని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ప్రక్రియ నిబంధనల ప్రకారం చివరి రౌండ్ లెక్కింపు ప్రారంభానికి ముందు పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. స్ట్రాంగ్ రూమ్ నుంచి కౌంటింగ్ హాల్ కు ముందస్తుగా కంట్రోల్ యూనిట్ లను హమాలీలు తీసుకుని వస్తారని, ప్రతి 2 టేబుళ్ళకు ఒక హమాలీ ఉంటారని, వారికి డ్రెస్ కోడ్ ఉంటుందని, ప్రతి టేబుల్ వద్ద వారికి కేటాయించిన కంట్రోల్ యూనిట్లు మాత్రమే చెక్ చేసి కౌంటింగ్ చేయాలని అన్నారు.కంట్రోల్ యూనిట్ లెక్కింపు ప్రారంభానికి ముందు కంట్రోల్ యూనిట్ లో నమోదైన మొత్తం ఓట్లు, ఫారం 17సి నందు నమోదైన ఓట్లు సరి చూసుకోవాలని, తేడా వస్తే వెంటనే సదరు కంట్రోల్ యూనిట్ ను రిటర్నింగ్ అధికారికి అప్పగించాలని కలెక్టర్ పేర్కొన్నారు.కంట్రోల్ యూనిట్ లో క్లాక్ ఎర్రర్ వస్తే కొత్త బ్యాటరీ వేసి ఆన్ చేయాలని, అప్పటికి క్లాక్ ఎర్రర్ వస్తే రిటర్నింగ్ అధికారికి అప్పగించాలని , కంట్రోల్ యూనిట్ లో ఎటువంటి ఇబ్బందులు వచ్చినా వెంటనే రిటర్నింగ్ అధికారికి సమాచారం అందించాలని అన్నారు. కంట్రోల్ యూనిట్ లో నమోదైన మొత్తం ఓట్లు, ఫారం 17సి నందు నమోదైన ఓట్లు ట్యాలీ చేసుకోని రిజల్ట్ బటన్ ప్రెస్ చేయాలని, కౌంటింగ్ ఏజెంట్లకు ఫలితాలు చూపించి వాటిని నిర్దేశించిన నమూనాలో నమోదు చేయాలని, 14 టేబుల్ వద్ద కౌంటింగ్ పూర్తయిన తర్వాత, ఆ రౌండ్ వివరాలు రిటర్నింగ్ అధికారి వెల్లడిరచిన తర్వాత మాత్రమే తదుపరి రౌండ్ కౌంటింగ్ ప్రారంభించాలని కలెక్టర్ తెలిపారు. కంట్రోల్ యూనిట్ల ఓట్ల లెక్కింపు పూర్తయిన తర్వాత వివి ప్యాట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని , వివి ప్యాట్ల ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిబంధనల ప్రకారం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. కౌంటింగ్ నిర్వహించే సమయంలో అధికారులు, సిబ్బంది నిబంధనలను గుర్తించుకోవాలని, ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను పాటించాలని, కౌంటింగ్ హాల్లో అధికారులు, సిబ్బంది మౌనంగా ఉండాలని, ప్రశాంతంగా వ్యవహరించాలని, ఎటువంటి సందర్భం ఎదురైనప్పటికీ ప్రశాంతంగా లెక్కింపు ప్రక్రియ పకడ్బందీగా నమోదయ్యేలా చూసుకోవాలని, గందరగోళానికి గురి కావద్దని అన్నారు. వివిప్యాట్ స్లిప్పుల లెక్కింపు అప్రమత్తంగా చేయాలని, అనంతరం రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఆ స్లిప్పులను బ్లాక్ కవర్ లలో భద్రపర్చి సీల్ చేయాలని, ఈ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా నిర్వహించాల ని, ప్రక్రియ మొత్తం వీడియోగ్రఫీ చేయాలని కలెక్టర్ సూచించారు. కౌంటింగ్ కేంద్రంలోకి ఎవరికి సెల్ ఫోన్ అనుమతి లేదని , కౌంటింగ్ కేంద్రం వద్ద అవసరమైన తనిఖీ నిర్వహించేలా పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న రామగుండం అసెంబ్లీ నియోజకవర్గ కౌంటిం గ్ పరిశీలకులు రాజేష్ సింగ్ రానా మాట్లాడుతూ కౌంటింగ్ సమయంలో కంట్రోల్ యూనిట్ లో ఎటువంటి ఎర్రర్ వచ్చిన వెంటనే అధికారి దృష్టికి తీసుకుని రావాలని అన్నారు. కౌంటింగ్ కేంద్రానికి ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా గుర్తింపు కార్డు తీసుకుని రావాలని, కౌంటింగ్ కేంద్రం లోపల ఎవరికి సెల్ ఫోన్ అనుమతి లేదని, కౌంటింగ్ ఏజెంట్లతో ఎటువంటి సంభాషణలు పెట్టుకోవద్దని, ప్రశాంతంగా వ్యవహరించాలని ఎట్టి పరిస్థితుల్లో ఆగ్రహానికి గురి కావద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, రామగుండం రిటర్నింగ్ అధికారి జే.అరుణశ్రీ, అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్యామ్ ప్రసాద్ లాల్ , పెద్దపల్లి రిటర్నింగ్ అధికారి సి.హెచ్.మధుమోహన్, మంథని రిటర్నింగ్ అధికారి హనుమా నాయక్, మంథని ఆర్డీఓ కార్యాలయం అడ్మినిస్ట్రేటివ్ అధికారి తూము రవీందర్, కౌంటింగ్ అధికారులు, రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వాయు కాలుష్యం అధికంగా ఉన్న జిల్లా వికారాబాద్

**'జాతీయ కాలుష్య నివారణ దినోత్సవ' సందర్భంగా**
**సామాజిక కార్యకర్త సాయి చౌదరి తాడికొండ**



భూమిపై గల భౌతిక వ్యవస్థలతో పాటు కోట్లాది జీవ రాశుల మనుగడకు నష్టం వాటిల్లే విధముగా కలుషితాలను పర్యావరణంలోకి విడుదల చేయడాని కాలుష్యం అని అంటారు. కాలుష్యం అనేది చాలా రకాలుగా ఉంటుంది. నీటి కాలుష్యం, నేల కాలుష్యం, వాయు కాలుష్యం, శబ్ద కాలుష్యం ... ఇవి అనాదిగా మానవుడు ఎదుర్కొంటున్న పర్యావరణ కాలుష్యంలోని రకాలు. అయితే శాస్త్ర, సాంకేతిక రంగాలలో మానవుడు సాధించిన విశేష ప్రగతి కారణంగా అనేక కొత్త రకాలైన కాలుష్యాలు వచ్చాయి. రేడియోధార్మిక కాలుష్యం, ఉష్ణకాలుష్యం. ఇలా కాంతి కాలుష్యం లాంటివి ఇందుకు ఉదాహరణగా చెప్పవచ్చు. గత కొన్ని కొన్నేళ్లులో గణనీయంగా పెరిగిన కాలుష్య ప్రభావం జీవరాసుల మనుగడ ప్రశ్నార్థకంగా మారుస్తుందని తెలిపారు. దీనికి అనేక కారణాలు ఉన్నాయి. నేడు 'జాతీయ కాలుష్య నివారణ దినోత్సవ' సందర్భంగా ప్రముఖ సామాజిక కార్యకర్త సాయి చౌదరి తాడికొండ అందిస్తున్న ప్రత్యేక కథనం. వివిధ రకాల కాలుష్యాలు ` వాటి గల కారకాలు :1. వాయు కాలుష్యం: వాతావరణం లోకి రసాయనాలు, పరిమాణవులను విడుదల చేయటం వల్ల ఈ తరహా కాలుష్యం ఏర్పడుతుంది ఇటీవల కాలంలో కర్మాగారాల వల్ల వాయు కాలుష్యం గా పెరిగింది. 2. నీటి కాలుష్యం: వ్యర్థ పదార్థాలను, కలుషితాలను, మురుగు నీటి వ్యవస్థల ద్వారా నదులు, చెరువుల్లోకి పంపటం మూలంగా జల కాలుష్యం ఏర్పడుతుంది. 3. నేల కాలుష్యం: హైడ్రో కార్బన్లు, ఖనిజాలు, కలుపు నివారణ మందులు, క్రిమిసంహారకాలు తదితర రసాయన పదార్థాల వల్ల భూమి కాలుష్యం తలెత్తుతుంది. 4. రేడియోధార్మిక కాలుష్యం: అన్వస్త్రాల తయారీ పరిశోధనలు తదితర చర్యల వల్ల ఇటీవల కాలంలో రేడియోధార్మిక కాలుష్యం చాలా ఎక్కువ అయింది. 5. వాహనాలు, పరిశ్రమలు తదితర కారణాల వల్ల వెలువడే అధిక పౌనపుణ్యం గల ధ్వని తరంగాలతో ధ్వని కాలుష్యం తలెత్తుతుంది. కాలుష్య కారకాలు: కాలుష్య కారకం అంటే గాలి, నీరు, మట్టిని కలుషితం చేసే ఒక వ్యర్థ పదార్థం. కాలుష్య కారకం యొక్క తీవ్రతను మూడు విషయాలు నిర్దేశిస్తాయి. అవి రసాయనిక స్వభావము, గాఢత, మొండితనం.

కాలుష్యంలో వికారాబాద్ జిల్లా : కాలుష్యంలో వికారాబాద్ జిల్లా ప్రపంచంలోనే పేరుగాంచింది. జిల్లా పరిధిలోని తాండూరు పట్టణం దేశ రాజధాని ఢల్లీని పక్కన పెట్టి మొదటి స్థానాన్ని ఆక్రమించిందంటే ఈ ప్రాంతంలో కాలుష్యం ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నివేదిక ప్రకారం తాండూరులో ప్రతి క్యూబిక్ మీటర్ గాలిలో 622 మిల్లీగ్రాములు కాలుష్యం ఉన్నట్లుగా తేలింది . జాతీయ వాయు ప్రమాణాల సూచిక ప్రకారం సాధారణంగా 100 మిల్లీగ్రాములు కాలుష్యం ఉంటే ప్రజల ఆరోగ్యానికి ముప్పు ఉండదు. అంతకంటే ఎక్కువ ఉంటే మాత్రం ప్రజల ఆరోగ్యానికి తీరని నష్టం వాటిల్లుతుంది. కానీ తాండూరులో దానికి 6 రెట్లు ఎక్కువ పరిమాణంలో కాలుష్యం ఉంది. ఈ పట్టణ పరిసరాలతో పాటు చుట్టుపక్కల గ్రామాలలో సుమారు 1000 కి పైగా పాలిషింగ్ యూనిట్లు, ఐదు సిమెంట్ కర్మాగారాలు, నాపరాయి క్వారీలు, శుద్ధ గనులు, లాటరైట్ గనులు ఉండటం వల్ల పర్యావరణం విషతుల్యంగా మారింది. ఈ కారణం వల్ల 2016లో అత్యంత జన సాంద్రత గల కలిగిన దేశ రాజధాని ఢల్లీ కన్నా తాండూరులో కాలుష్యం ఎక్కువగా నమోదయింది. అయితే అంతకు రెండిరతల కాలుష్యం తాండూరులో నమోదు కావడం ఈ ప్రాంత ప్రజలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తుంది. అయితే ఇక్కడ కాలుష్యం నియంత్రణ చర్యలకు తీసుకున్న చర్యలు మాత్రం అంతంత మాత్రం గానే కనబడుతున్నాయి.

తాండూరులో కాలుష్యంపై ఎన్జీటీలో ఫిర్యాదు: తాండూర్ లో వాయు కాలుష్యం పై పట్టణానికి చెందిన ఉద్యమకారుడు రాజగోపాల్ గతంలోనే జాతీయ హరిత ట్రిబ్యునల్ కు ఫిర్యాదు చేస్తూ పిల్ కూడా దాఖలు చేశారు. ఐపీసీ సెక్షన్లు 268, 269, 270,,278 511 ప్రకారం ఆయన కోర్టులో వాజ్యము దాఖలు చేశారు. దీన్నిబట్టి పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.అసంపూర్తి రోడ్డు పనులతో విపరీతంగా పెరిగిన వాయు కాలుష్యం: వికారాబాద్ జిల్లాలో కాంట్రాక్టర్ రోడ్డు ను తవ్వి కంకర, మట్టి వేసి వదిలి వేయడంతో వాహనాల రాకపోకల సమయంలో విపరీతంగా దుమ్ములేస్తూ ఈ ప్రాంతమంతా విపరీతమైన వాలు వాయు కాలుష్యం నెలకొంది. దీంతో ఈ రూట్లో బస్సులు, ఇతర వాహనాల్లో ప్రయాణం చేసేవారు దుమ్ము, ధూళితో అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో పాలవుతున్నారంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు అని వీటితోపాటు చాలా గ్రామాలకు కొత్తగా వేసిన రోడ్లు సకాలంలో పూర్తి కాకపోవడంతో వాహనదారులు, ప్రయాణికులు వాయు కాలుష్యంతో రోగాల పాలవుతున్నారని ప్రముఖ సామాజిక కార్యకర్త సాయి చౌదరి తాడికొండ తెలిపారు.

### 4 నుంచి 22 వరకు పార్లమెంట్

## శీతాకాల సమావేశాలు

**ఏడు బిల్లులను ప్రవేశపెట్టాలని యోచిస్తున్న కేంద్రం**



తెలంగాణ వీణ, న్యూ డిల్లీ : ఈ నెల 4 నుంచి 22 వరకు పార్లమెంట్ శీతాకాల సమావేశాలు జరుగనున్నాయి. ఈ సమావేశాల్లో ఏడు బిల్లులను ప్రవేశపెట్టాలని కేంద్రం యోచిస్తున్నట్లు తెలుస్తున్నది. బిల్లుల్లో జమ్మూ కశ్మీర్ పునర్వ్యవస్థీకరణ (సవరణ) బిల్లు`2023, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రభుత్వ (సవరణ) బిల్లు, జాతీయ రాజధాని ప్రాంతం ఢల్లీ చట్టాలు (ప్రత్యేక నిబంధనలు) రెండవ (సవరణ) బిల్లుతో పాటు మరికొన్ని బిల్లులు ఉన్నట్లు తెలుస్తున్నది. జమ్మూ కాశ్మీర్, పుదుచ్చేరి కేంద్ర పాలిత ప్రాంతాల శాసనసభల్లో మహిళలకు రిజర్వేషన్లతో సెషన్స్‌లోనే ప్రభుత్వం సభలో ప్రవేశపెట్టే ఛాన్స్ ఉంది.నేషనల్ క్యాపిటల్ టెరిటరీ ఆఫ్ ఢల్లీ లాస్ (ప్రత్యేక నిబంధనలు) రెండో (సవరణ) బిల్లును సైతం ప్రవేశపెట్టనున్నది. చట్టం చెల్లుబాటును 2026 డిసెంబర్ 31 వరకు పొడిగించాలని కోరింది. తాత్కాలిక పన్నుల సేకరణ బిల్లు`2023, కేంద్ర వస్తువులు`సేవల పన్నులు (రెండో సవరణ) బిల్లు, సెంట్రల్ యూనివర్సిటీ (సవరణ) బిల్లు, తెలంగాణలో సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ, బాయిలర్స్ బిల్లు సైతం పార్లమెంట్ ముందుకు తీసుకురానున్నట్లు తెలుస్తున్నది. వీటితో పాటు ఐపీసీ, సీఆర్పీసీ, ఎవిడెన్స్ యాక్ట్‌లను ఆమోదం కోసం పార్లమెంట్ ముందుకు తీసుకు వచ్చే ఛాన్స్ కనిపిస్తుంది.ప్రస్తుతం పెండిరగ్‌లో 37 బిల్లు ఉండగా.. 12 వరకు చర్చించనున్నట్లు సమాచారం. ప్రెస్ అండ్ రిజిస్ట్రేషన్ ఆఫ్ పీరియాడికల్స్ బిల్లుపై చర్చించనున్నట్లు తెలుస్తున్నది. అయితే, ఈ బిల్లులోని కొన్ని నిబంధనలను ఎడిటర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియా 'కఠోరమైంది'గా పేర్కొంది. ఆగస్టులో వర్షాకాల సమావేశాల సందర్భంగా రాజ్యసభలో ప్రవేశపెట్టగా.. మూజువాణి ఓటుతో ఆమోదించారు. ప్రధాన ఎన్నికల కమిషనర్, ఎన్నికల కమిషనర్‌ల నియామకం.. వేతనం, తొలగింపుపై కేంద్రానికి నియంత్రణను ఇచ్చే ప్రధాన ఎన్నికల కమిషనర్ మరియు ఇతర ఎన్నికల కమిషనర్‌ల (నియామకం, సేవా నిబంధనలు మరియు పదవీకాలం) బిల్లుపై సైతం పార్లమెంట్‌లో చర్చకు వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది.

### ఎయిడ్స్ దినోత్సవ సందర్భంగా విశ్వ భారతి డిగ్రీ

## కళాశాల విద్యార్థల భారీ ర్యాలీ



తెలంగాణ వీణ, వికారాబాద్ : చికిత్స ద్వారా హెచ్ఐవి ని కొంతమేరకు నియంత్రించవచ్చని, ఎయిడ్స్ కు అవగాహనే సరైన మందు జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ సాయి చౌదరి అన్నారు. నేడు వికారాబాద్ లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, వికారాబాద్ జిల్లా శాఖ మరియు సత్య సాయి సేవ సమితి సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ సందర్భంగా విశ్వ భారతి డిగ్రీ కళాశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఆ సందర్భంలో జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ సాయి చౌదరి మాట్లాడుతూ హెచ్ఐవి సోకిన వారు ఏమాత్రం అధైర్య పడకుండా జీవితము సాగించవచ్చని, దీని నివారణకు పరిశోధనలు పురోగతి ఉన్నప్పటికిని నేటికీ సురక్షితమైన, శక్తివంతమైన టీకా అందుబాటులోనికి రాలేదని, అవగాహనే దీనికి సరైన మందు అని సాయి చౌదరి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్ఐవి సోకే మార్గాలు తెలుసుకుని జాగ్రత్త పడటం ద్వారా ప్రతి మనిషి తనను తాను కాపాడుకోవచ్చని, సురక్షితమైన లైంగిక సంపర్కము, కండోమ్ వాడకము ద్వారా దీనిని అడ్డుకోవచ్చని వికారాబాద్ జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ సాయి చౌదరి తెలిపారు. ఈ కార్యక్రమమునకు వికారాబాద్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ డాక్టర్ సత్యనారాయణ గౌడ్, విశ్వ భారతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్ రెడ్డి, బసవరాజ్, కళాశాల సిబ్బంది మరియు కళాశాల విద్యార్థులు, రెడ్ క్రాస్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


Published and printed by Vulloju Srinivas on behalf of sri veena Publications Printed at Telangana Veena Flat No: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med Responsible for Selection of News Under the PRB Act) Phone Number: 040 3566 8720, RNI Reg No. TELTEL/12280 Reproduction in whole or in part without written